**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి దేశంలో వివిధ రంగాల్లో ముందంజన నిలిచిందని ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు.విద్యా,వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో జాతీయస్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. మంత్రి అమర్నాథ్ కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనలో మాజీ సిఎం చంద్రబాబు రాష్ట్రాభి వృద్ధిని చూసి అక్కసుతో ఉడికి పోతున్నారన్నారు. తాను ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి చేసింది ఏమీ లేకపోగా అన్ని రంగాల్లో ప్రజలకు అన్యాయం చేసారన్నారు. ఇప్పుడు ఆయన రాష్ట్రప్రజలు అంధకారంలో ఉన్నారంటూ పిచ్చి ప్రేలాపనలు పలుకుతున్నారన్నారు. ఆయన తప్ప రాష్ట్రమంతా వెలుగులో ఉందన్నారు. జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు టిడిపి హయాంలో జరిగాయా? అన్నారు. దేశంలో అగ్రగామిగా నిలుస్తూ సిఎం జగన్ ఎపి అభివృద్ధిని వేగవంతం చేస్తుంటే, పచ్చి మోసగాడు బాబు, టిడిపి నేతలు వెలుగును చూడలేక చీకటిలో బతుకుతున్నారన్నారు. ప్రభుత్వం 245 ఇండస్ట్రియల్ పార్కులు, 31 ఎంఎస్ఎంఇ పార్కులు స్థాపించడాన్ని గుర్తిం చాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో మంచి అభివృద్ధిని సాధించిందన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకునివచ్చిన సంస్కరణలు పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తు న్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తెచ్చిన ఘనత సిఎం జగన్‌దన్నారు. సిఎం జగన్ విద్యా రంగంలో తీసుకుని వచ్చిన మార్పులు కారణంగానే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కార్పొరేట్ పాఠశాలలకు మించి ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్థులు చదువులు పూర్తయిన వెంటనే ఉపాధి,ఉద్యోగ అవకాశాలను అందుకునేందుకు వీలు పాఠ్య ప్రణాళికలు రూపొందించారన్నారు.

## రాష్ట్రంలో చదువుల విప్లవం: మంత్రి బొత్స

**గుంటూరు, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల్లో పేద, ధనిక అనే వ్యాత్యాసం లేకుండా అందరూ సమానంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక' కిట్లు అందజేస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అనన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడ నియోజకవర్గంలోని క్రోసూరులో సోమవారం సిఎం జగన్‌చే జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా బహిరంగ సభలో మంత్రి బొత్స మాట్లాడారు. రాష్ట్రంలో చదువులు విప్లవం సాగుతోందని అన్నారు. మన విద్యార్థులు గ్లోబల్ సిటిజెన్‌గా నిలబడాలనే ఆలోచనతో సిఎం జగన్ విద్యావిధానంలో మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. పేద, ధనిక వ్యాత్యాసం లేకుండా అందరూ సమానంగా ఉండాలనే ఈ విద్యాకానుకను అందజేస్తున్నామని తెలిపారు. 'గోరుముద్ద'లో రోజుకో మెనూ పెట్టి చక్కటి భోజనం అందిస్తున్నామని అన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తూ బైజూస్ కంటెంట్ కూడ అందిస్తున్నామని గుర్తుచేశారు.. ఐఎఫ్‌పీలతో బోధన జరగాలని సిఎం చెప్పగా తామంతా ఆశ్చర్యపోయామని, కానీ ఏరాష్ట్రంలో లేని విధంగా మన విద్యార్థులకు చక్కటి చదువులు అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు.

టోఫెల్ శిక్షణ కూడ ఇవ్వనున్నండటం విశేషమని పేర్కొన్నారు దేశంలోనే ఎపి మేటి రాష్ట్రంగా తీర్చి దిద్దటానికి ప్రజల మద్దతు అవసరమని, అలాంటి శాఖను తనకు అప్పగించిన సిఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంత్రి 'బొత్స' వ్యాఖ్యానించారు.

## 332 రేషన్ బియ్యం బస్తాలు పట్టివేత

### రైస్ మిల్లుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు, రైస్ మిల్లు సీజ్



**కావలి(నెల్లూరు), జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు రైస్ మిల్లుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 332 రేషన్ బియ్యం బస్తాల్ని, బొలేరో ట్రక్కు వాహనాన్ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో రైస్ మిల్లు లీజుదారుడు జెకె రైస్ ట్రేడర్ అధినేత కొమరా జయకృష్ణను అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురిపై కేసులు నమోదు చేశారు. దాడుల సమయంలో రైస్ మిల్లులో వున్న ధాన్యం, బియ్యం, నూకలు తదితర వాటికి సంబంధించి 72 లక్షల 62 వేల 500 రూపాయల సొత్తును సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కొమరా జయకృష్ణతో పాటు కె.మాధవ, శ్రీనివాసులురెడ్డి, బాసం కొండలరావు, ఉప్పాల ప్రభాకర్‌లపై కేసులు నమోదుచేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్లు సుధాకర్‌రెడ్డి, పెంచలరెడ్డి, కమర్షియల్ టాక్స్ అధికారి విష్ణు,ఫారెస్ట్ అధికారితో పాటు కావలి సిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, కావలి పోలీసులు పాల్గొన్నారు. రేషన్ బియ్యం బస్తాలు తరలిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో 50 కేజీల తూకం కల్గిన 332 రేషన్ బియ్యం బస్తాలు గుర్తించడం జరిగిందన్నారు. రైస్ మిల్లును సీజ్‌చేసి ఐదుమందిపై కేసులు నమోదు చేశామన్నారు.

## 30నుండి కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు

**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరునికి ఈనెల 30వతేదీ నుంచి జులై 2వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు జరగనున్నాయి.ఈ ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటిలోపం రానీయకుండా శైవాగమ శాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు జరిపిస్తారు. ఉత్సవాల్లో మొదటిరోజు జూన్ 30న ఉత్సవ మూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్రప్రతిష్ట నిర్వహిస్తారు. రెండవరోజు జులై 1న పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాల పూజ,హోమం చేపడతారు.

జులై 3వతేదీ మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలకు పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి,. కామాక్షిఅమ్మవారు, విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్యస్వామి, చండికేశ్వరస్వామివార్లకు ఆస్థానం నిర్వహిస్తారు.

# మొదటిఘాట్‌లో అర్ధరాత్రి ఢీ కొన్న ఆర్టీసి బస్సులు



### భక్తులకు స్వల్ప గాయాలు

**తిరుమల, జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై నుంచి తిరుపతికి దిగివెళ్ళే మొదటిఘాట్‌రోడ్డులో వరుస ప్రమాదాలు భక్తులను హడలెత్తిస్తున్నాయి. ఇటీవల గత కొన్నిరోజులుగా రోజూ ప్రైవేట్ వాహనాలు, ట్యాక్సీలు చివరకు ఆర్టీసి బస్సులు కూడా ప్రమాదాలకు కారణంగా మారాయి. ఈ నేపథ్యంలో తిరుమల మొదటి ఘాట్‌లో ఎప్పుడు, ఎక్కడ ఏం జరుగుతుందనేది భక్తులను కలవరపెడుతోంది. ఇటీవల వరుసగా మొదటిఘాట్‌లో 28వ మలుపు వద్ద, 6వ మలుపువద్ద, 4వ మలుపువద్ద ఇలా వరుసగా విద్యుత్ ఆర్టీసి బస్సు,టెంపో వ్యాన్‌లు,కారులు అదుపుతప్పి మలుపుల వద్ద కొండగోడను ఢీకొనడం, లేక రైలింగ్‌లను ఢీకొని బోల్తాపడటం జరిగిపోతోంది. తిరుమల-తిరుపతి మధ్య నడిచే ఆర్టీసి విద్యుత్ బస్సు మొదటిఘాట్‌లో 28వ మలుపువద్ద తిరుగుతూ అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొని చిన్నపాటి లోయలోకి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆరుమందికి స్వల్పగాయాలు కాగా మిగిలిన 23మంది ప్రయాణీకులు ప్రాణాలతో బయటపడ్డారు. ఆతరువాత ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమైన కర్నాటక భక్తులు 13మంది టెంపోట్రావలర్ వ్యాన్‌లో తిరుపతికి దిగుతుండగా మొదటిఘాట్‌లో 6వ మలుపువద్ద వాహనం అదుపుతప్పి రైలింగ్‌ను ఢీ కొనిఆగిపోయింది. ఈ సంఘటనలో ముందువరుసలో కూర్చున్న ఇద్దరు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వాళ్లు క్షతగాత్రులయ్యారు. తాజాగా ఆదివారం అర్ధరాత్రి తిరుమల నుంచి ప్రయాణీకులతో తిరుపతికి దిగుతున్న రెండు ఆర్టీసి బస్సులు మాల్వాడిగుండం ప్రాంతంలో ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ముందువెళుతున్న ఓ ఆర్టీసి బస్సును వెనుకవచ్చిన మరో ఆర్టీసి బస్సు ఢీ కొనడంతో బస్సుల్లోని ప్రయాణీకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఆదివారం రాత్రి 11.30గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరగడంతో ఒక్కసారిగా భక్తులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరిగిందో తెలియక హడలిపోయారు. చివరకు బస్సుల ముందు అద్దాలు ధ్వంసమయ్యాయి.

రెండు బస్సులు ఢీ కొనడంతో బస్సులోని భక్తులు భయంతో క్రిందకు దిగేశారు. సమాచారం అందుకున్న అలిపిరి విజిలెన్స్ ఏవిఎస్ఓ సురేంద్ర, తమ సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకున్నారు. రెండు బస్సులను క్రిందకు తరలించడంతో టోల్‌గేట్ మూసే సమయానికి ఘాట్‌లో వాహనాలు క్లియర్ అయ్యాయి.

ఇలా మొదటిఘాట్‌లో ప్రయాణమంటేనే యాత్రికులు,అవగాహన, అనుభవంలేని వాహనాల డ్రైవర్లు కొంత హడలిపోతున్నారు. తిరుమల ఘాట్‌రోడ్లు అసలే సుడులు తిరిగే మలుపులు.... ఒళ్లు జలదరించేలా వాహనాల్లో ప్రయాణం..... ప్రతి మలుపు ప్రమాదకరమని తెలిసినా నియంత్రణ లేని వేగం వెరసి ప్రతిరోజూ తిరుమలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల ప్రమాదాలు జరిగిపోతున్నాయి. దేవదేవుని దయతో ప్రాణాలు తీసే ప్రమాదం జరగకున్నా ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌లను,రక్షణగోడలను ఢీ కొని అదుపుతప్పి బోల్తాపడటం,కాల్వల్లోకి ఒరిగిపోవడం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ మొదటి ఘాట్‌లో చోటుచేసుకుంటున్నాయి. మేనెలలో 27రోజులకు 15ప్రమాదాలు మొదటిఘాట్‌లోనే జరగడం వాహనాల డ్రైవర్లఅనుభవం, అవగాహన లేకపోవడంతోనేనని పోలీసుల సమాచారం.

## మద్యాన్ని ఏరుల్లా పారించిన ఘనుడు చంద్రబాబు

### ఉప ముఖ్యమంత్రి పి.నారాయణ స్వామి



**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యాన్ని ఏరుల్లా పారించిన ఘనుడు చంద్రబాబు నాయుడని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి వ్యాఖ్యానించారు. బెల్టు షాపులు, అక్రమ మద్యం దుకాణాలు ఇష్టం వచ్చినట్లు పెట్టించి ఎన్నో కుటుంబాలను నాశనం చేసారన్నారు. మద్యం అమ్మకాలను పూర్తిగా నియంత్రించిన ఘనత సిఎం జగన్‌దన్నారు. జగన్ నిర్ణయాల వలన అనేక పేదకుటుంబాలు బాగుపడ్డాయన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాలు లేకుండా జగన్ ఉక్కుపాదంతో అణచివేసారన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ ఏపీలో కొత్త లిక్కరు బ్రాండ్‌లకు అనుమతులు ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వం అన్నారు.అధికారంలో ఉన్నన్ని రోజులు మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మించి ప్రజలు ఆరోగ్యాలు నాశనమవడంతో పాటు నేరాల సంఖ్య కుడా పెరిగిందన్నారు. అటువంటి చంద్రబాబు రాష్ట్రంలో తమ ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.తప్పుడు వాగ్దానాలతో జనాన్ని మోసపూచ్చేందుకు చంద్ర బాబు ప్రయత్నిస్తున్నాడన్నారు. ఆయనకు జన చీత్కారం ఈ పర్యాయం కన్నా ఎక్కువగా ఉంటుం దన్నారు. మోసగాడు చంద్రబాబు గతంలో తప్పుడు వాగ్దానాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాడన్నారు.నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్కరిని నట్టేట ముంచాడన్నారు.ఇప్పుడు మళ్లీ అన్ని తప్పుడు వాగ్దానాలతో ముందుకు వస్తున్నాడన్నారు.అతని ఎన్నికల ప్రణాళికను చెత్త కాగితాల మాదిరిగా ప్రజలు చించేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో సిఎం జగన్‌నేతృత్వంలో తమ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తోందన్నారు.

వార్త

మనుషులకు తమ అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు.

- నెపోలియన్

# ఆగని విద్యావ్యాపారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి, ఆరాధించి, పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి బొమ్మగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపురోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తేదేశవ్యాప్తంగా కూడా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసినవారు, కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు నేరుగా పాలుపంచుకుంటున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలు ఉన్న చట్టాలను అమలు చేయగలిగిన సామర్థ్యం కలిగిన అధికార యంత్రాంగం లేకపోవడంతో పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్‌బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపారధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టవలసిన అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వ విద్య కూడా అంతోఇంతో పటిష్టంగానే నడిచింది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించినేతలు ఎన్నినీతులు వల్లిస్తున్నా, ఎన్ని మాటలు చెప్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలాఉంటుందోననే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేక మరో దారిలేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు ఈ ప్రైవేట్ వ్యాపారం రెండు దశాబ్దాలక్రితం వరకు అంతగా సోకక పోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థికస్తోమత లేని మధ్య తరగతి సైతం తప్పనిపరిస్థితుల్లో ప్రభుత్వవిద్యపై ఆధారపడ్డారు. ఇప్పుడు మండల కేంద్రాలు చివరకు మారుమూల గ్రామాలకు సైతం ఈవిద్యావ్యాపారం విస్తరించిపోతున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకీ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులెవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. అయితే ప్రభుత్వాలు ఏమీచేయడం లేదనిచెప్పడంలేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటాయి. కానీ ఆచరణ విషయంలోకి వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. తెలుగురాష్ట్రాల వరకు పరిశీలించినా యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లో అన్నిపాఠశాలలకు కలిపి ఒకటో తరగతిలో దాదాపునలభైలక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభైశాతం కూడా ఉన్నత విద్యదశకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమికవిద్య దశలోనే చదువుకు స్వస్తిచెప్తున్న లక్షలాదిమంది బాలబాలికలున్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నాలుచేస్తున్నా అవి ఆశించినమేరకు ఫలితాలుఇవ్వడంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే విద్యాశాఖ అంచనాల ప్రకారం పదమూడు వేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు ఖాళీగాఉన్నట్లుఅంచనా. ఈ ఖాళీలను దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రభుత్వం పన్నెండువేల మంది విద్యావలంటీర్లను నియమించారు. కరోనాసమయంలో వారిని తొలగించడంతో సమస్య మరింత తీవ్రత పెరిగింది. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో ముఖ్యంగా బాలికలుపడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలుదాటినా అందరికి విద్యను అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడంలేదు. ఆనాటి నుంచి కోట్లాదిరూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికేకాదు మానవజాతి అభ్యున్నతికి విద్యపునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పద్నాలుగేళ్లవరకు బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలని ఈ కార్య క్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్య్రంరాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్, సర్వశిక్షణ అభియాన్‌వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిదేశవ్యాప్తంగా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలనుభావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటిదారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితుల కనుగుణంగా చట్టాలు రూపొందించాలి. ఫీజుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్టవిధానాన్ని నిబంధనలను రూపొందించాలి. చట్టాలను తయారు చేయడమేకాదు వాటిని అమలు చేసేదుకు త్రికరణశుద్ధితో కృషిజరపాలి. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీత పరిణామాలు చోటుచేసు కుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. విద్యను వ్యాపారంగా మార్చే వారిపై ఉక్కుపాదం మోపాలి.

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు.



రవీంద్రనాథ్ ఠాగూర్

ఎలా పొందాలో తెలుసుకుంటే అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.



ఆడమ్స్ బెక్

# ప్రజావాక్కు



## పంట విరామం ఉత్తమం?

కేంద్రప్రభుత్వం తాజాగా ప్రకటించిన వ్యవసాయ పంటల కనీస మద్దతు ధరలు రైతులకు లాభదాయకం కాదు. రైతులకు నానాటికీ వ్యవసాయ, కుటుంబ ఖర్చు భారీగా పెరుగుతున్నాయి. ఉద్యోగులు, ఇతర రంగాల్లో జీవనం సాగిస్తున్న వారికి ఉన్న వెసులుబాటు రైతులకు లేదు. పంట చేతికి వచ్చే వరకు అనేక ప్రకృతివైపరీత్యాలు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. పంటల బీమా, ఇతర రాయితీలు అంతా పాలకుల బూటకం తప్పితే రైతులను ఆదుకున్న దాఖలాలు మృగ్యం. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి కూడా పాలకులు తీరిక లేకుండా ఉన్నారు. రైతులను మభ్యపెట్టడానికి పత్రికల్లో భారీ ప్రకటనల వెనుక కూడా దోపిడీయే పరమావధి. ఈ దుర్భర పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం మరిన్ని కష్టాలు కోరి తెచ్చుకోవడమే. ఈ ఖరీఫ్‌లో రైతులంతా పంట విరామం ప్రకటించి మరో ఉపాధి మార్గం చూసుకోవడం తప్పితే గత్యంతరం లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఎనర్జీ డ్రింక్‌లో ఎనర్జీ ఎంత?

నేడు ఏసూపర్ మార్కెట్, మాల్స్, చిల్లర కొట్టులో కూల్‌డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్ పేరుతో రంగు సీసాల్లో అమ్ముతున్నారు. వీటి అమ్మకాలు పెంచుకోవడానికి సినీ హీరోలతో ప్రకటనలను టీవీలలో, సినిమాహాళ్లలో, పెద్దహోర్డింగ్‌లతో ప్రచారం చేస్తున్నారు. వీటికి పిల్లలు, స్త్రీలు, యువకులు త్వరగా ఆకర్షితులై ఎనర్జీడ్రింక్ తాగడం వలన ఎనర్జీ వస్తుందని భ్రమలో పడుతున్నారు. ఈ ఎనర్జీ డ్రింక్స్‌లోకెఫిన్ అనే మత్తు పదార్థం కలుపుతున్నారు. కెఫిన్ మత్తుకు బానిసలుగా ప్రజలు మారుతున్నారు. కెఫిన్ పదార్థం ఉన్న డ్రింక్స్ సేవిస్తే ఎనర్జీ రాదు కదా ఉన్న ఆరోగ్యం చెడిపోతుంది. కెఫిన్ అధిక మోతాదులో సేవిస్తే పిల్లల్లో నేర ప్రవృత్తి పెరిగే ప్రమాదముంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## విద్యార్థుల బస్సులు భద్రమేనా?

పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యక్ష తరగతులు ప్రారంభమవుతున్నాయి. సుదూర ప్రాంతాల నుండి పట్టణాలకు, నగరాలకు, విద్యార్థులు, బస్సులు, ఇతర వాహనాల ద్వారా హాజరవుతారు. పూర్తిస్థాయి సామర్థ్య పరీక్షలు నిర్వహించకుండానే అధికశాతం బస్సులు రోడ్ ఎక్కడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. రవాణాశాఖ అధికారులు దృష్టిసారించి వాహనాల సామర్థ్యాన్ని పరీక్షించాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## కాలదోషం పట్టిన దిశ చట్టం?

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆ చట్టంలో అనేక లోపాలు కేంద్ర న్యాయశాఖ గుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయనట్లు అవగతంఅవుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎక్కడ వరకు వచ్చిందంటే మహిళలపై అఘాయిత్యాలకు, వేధింపులకు పోలీసుల పైనే కేసులు నమోదవుతున్నాయి. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో, మహిళలకు రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందారని చెప్పడానికి దిశచట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## మీ నిర్వాకం మాటేమిటి?

వైకాపా పాలన అవినీతిమయం అంటూ బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పినడ్డా విమర్శలుగుప్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నది బిజెపి పార్టీనే కదా. అంతా అవినీతిమయమైతే కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నాయి. ఢిల్లీలోజరిగిన మద్యం కుంభకోణం కంటే రాష్ట్రంలో నడ్డా చెప్పినట్లు మద్యం అమ్మకాల్లో పూర్తి దోపిడీ చేసుకుంటున్న వైనం బిజెపి రాష్ట్ర నేతలకు తెలియదా? కేంద్ర మంత్రులు ఇక్కడకు వచ్చి ముఖ్యమంత్రి, ప్రధాని దత్తపుత్రుడిగా చూసుకుంటున్నారని సన్నాయి నొక్కులునొక్కారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్వరం మార్చి పసలేని విమర్శలు చేస్తారు. రాష్ట్రం సర్వనాశనం కావడానికి మీ కుటిల రాజకీయమే! మీ ద్వంద్వ నీతి రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇక్కడ మీకు స్థానం లేదు. ఎన్నికల్లో ఎవరితో కలిసినా భంగపాటు తప్పదు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## అందరికీ లోకువయ్యాం!

రాష్ట్ర దుస్థితిపై తెలంగాణ మంత్రులు నిత్యం వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం చూస్తున్నాం. రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిందనేదినిజం. అయితే ఈ దుస్థితికివారి సహకారం కూడా ప్రధాన కారణంగా చెప్పాలి. కొంతమంది కుహనా మేధావులు, కులగజ్జి వెధవలు కూడా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేయడానికి దుష్టశక్తులతో చేతులు కలిపారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవం గ్రహించి రానున్న ఎన్నికల్లో అభివృద్ధి కాముకులకు అధికారం ఇవ్వాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

# ప్రేమికులలో నేరప్రవృత్తిని మార్చేదెలా?

*ఈ రాక్షస ప్రవృత్తి సోషల్ మీడియా ద్వారా వైరలై అందరి మనస్సుల్లోకి ఈ విషాన్ని శరవేగంతో చేరవేస్తోంది. అందుకే ఇంటర్‌నెట్ అనుసంధానంతో నడుస్తున్న నెటవర్క్‌లన్నీ స్వీయనియంత్రణను పాటించడం ద్వారా సమాజానికి హానికలిగించే కంటెంట్‌తో కార్యక్రమాలను రూపొందించకుండా ఉండాలి. ఇది సాధ్యంకాన ప్పుడు ప్రభుత్వమే వాటిని సెన్సార్ ద్వారా తొలగించాలి. అంతేకాకుండా సదరు అమానవీయ ఘటనలను జరగకుండా నిరోధించడానికి కఠినమైనచట్టాలను రూపొందించడమే కాకుండా త్రికరణశుద్ధిగా వాటిని అమలుపరచాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులద్వారా నేరస్తులను విచారించి కఠిన శిక్షలనువిధించాలి. పత్రికలూ, ప్రసార సాధానాలు సైతం తమవంతు సామాజిక బాధ్యతగా మనుషుల్లో ఇలాంటి హేయమైన హింసా ప్రవృత్తిని అరికట్టడానికి అవసరమైన అవగాహనను కలిగించాలి.*



డాక్టర్ నీలం సంపత్

నిజమైన ప్రేమ నిష్కల్మషమైనది. నిస్వార్థమైనది. శాశ్వతమైనది కూడా. అది ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందనే మాటని నేటివరకు చరిత్ర చెబుతూ వస్తోంది. కానీ ఆధునిక సమాజంలో ప్రేమ పేరుతో జరుగుతున్న అనేక అమానవీయ ఘటనలను పరిశీలిస్తున్నప్పుడు దాని స్వభావం మారుతుందేమోనన్న భయం పెరుగుతోంది. గత రెండేళ్లుగా మన దేశంలో ప్రేమ పేరుతో సహజీవనం చేస్తున్న ప్రేమికుల చేతుల్లో ముక్కలు, ముక్కలుగా నరకబడుతున్న ప్రియురాళ్ల శరీరభాగాల సాక్షిగా తమ ప్రియురాళ్ల ప్రేమ తమకు దక్కనప్పుడు త్యాగాన్ని కాదు ద్వేషపు విషాన్నే విరజిమ్ముతోన్న వైనం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది నవంబరులో ఢిల్లీ మహానగరంలో ఓ ఇరువురి వ్యక్తుల మధ్య మొదలైన ప్రేమ వారి తల్లిదండ్రుల అంగీకారం లభ్యం కాక పెళ్లికి దారితీయలేదు. సదరు సంఘటనలో శ్రద్ధావాకర్ తన తల్లిదండ్రులను కాదనుకొని తన ప్రియుడైన ఆఫ్తాబ్‌నే జీవిత సర్వస్వంగా భావించి నాలుగేళ్ల పాటు అతనితో సహజీవనం చేసింది. సహజీవన కాలంలో తనని పెళ్లిచేసుకోమని అడిగినందుకే ఆ నరరూప రాక్షసుని చేతిలో అత్యంత కిరాతకంగా హత్య చేయబడిన 35 ముక్కలుగా నరకబడిన వైనంతో ప్రేమ అనే పదమే యువతుల్లో, వారి తల్లిదండ్రుల్లో భయాన్ని రేకెత్తిస్తోంది. దీనికి కొనసాగింపుగా పంజాబ్‌లో, యూపిలో, బీహార్‌లో ఇలాంటి హేయమైన సంఘటనలతోపాటు నిన్నగాక మొన్న ఢిల్లీ మహానగరంలో మరో పదహారేళ్ల బాలికను తన ప్రియుడే 34 కత్తిపోట్లతో అత్యంత కిరాతకంగా హత్య చేసిన వైనం ఆందోళన కలిగిస్తోంది. ఇక నిన్నటికి నిన్న ముంబై మహానగరంలో తనతో సహజీవనం చేస్తున్న మహిళను 20ముక్కలుగా తెగనరికి కుక్కర్‌లో ఉడికించి వివిధ ప్రాంతాలలో పారవేసిన సంఘటనతో నాగరిక సమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సివచ్చింది. ఇది జరిగిన మరునాడే హైదరాబాద్ మహానగరంలో ఓ అవివాహిత యువతితో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్న వివాహితుడైన పూజారి తనను పెళ్లి చేసుకోమని బలవంతం చేసిందని ఆమెను అత్యంత క్రూరంగా హత్యచేసి గూగుల్ సమాచారం తోడ్పాటుతో దుర్వాసన రాకుండా మ్యాన్‌హోల్‌లో వేసి పూడ్చివేసిన వైనం మానవాళిని నిర్ఘాంతపరిచేదే. ఇన్ని ఘోరాలు జరుగుతుంటే వాటిని నివారించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం కానీ, పౌర సమాజం కానీ తూతూ మంత్రంగా స్పందిస్తున్నాయే తప్ప చిత్తశుద్ధితో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రయత్నాలు చేయడం లేదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో స్త్రీలను దేవతలుగా పూజిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ఈ దేశంలో మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ లైంగిక దాడులను, హింసను అరికట్టాల్సిన మహిళా కమిషన్లతోపాటు ఇతర స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థలు, ఈ దేశ న్యాయవ్యవస్థలు సైతం సుమోటోగా ప్రభుత్వాలను నియంత్రించాల్సిన బాధ్యతను నిర్వర్తించడం లేదేమోననే భావనను వ్యక్తీకరిస్తున్న బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేవదాసు పార్వతి, హీర్ రాంజా, సలీం అనార్కలి, రోమియో జూలియట్‌ల ప్రేమకథల్లో ప్రేమను త్యాగం చేసి ప్రేమకు ప్రాణం పోసిన ఉదంతాలున్నాయి. ప్రేమ కోసం ఇద్దరూ ప్రాణాలను త్యాగం చేసిన ఉదంతాలూ ఉన్నాయి. అదే విధంగా ప్రేమలో మోసపోయి తమ ప్రియుడి ఎడబాటుని తట్టుకోలేక ఆడపిల్లలు బలవంతపు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలూ ఉన్నాయి. తక్కువ కాలంలో వారితో ప్రేమలోపడిన వైనంపై కసితో పరువుపోతుందనే నెపంతో తమ కూతుళ్లనే కాదు, వారు ప్రేమించిన యువకులనూ నిర్దాక్షిణ్యంగా తల్లిదండ్రులే హత్యచేసిన సంఘటనలూ ఉన్నాయి. వాటన్నింటికి భిన్నంగా ఈతరం ప్రేమికులు తమ ప్రేమ విఫలమైనప్పుడు కసాయి వాళ్లుగా మారి తమ ప్రియురాళ్లను కత్తితో కండగా నరికి చెట్టుకో ముక్క, పుట్టకో ముక్క పడేస్తున్న ఘోరమైన సంఘటనలను చూస్తుంటే వారి మానసిక స్థితిని అంచనా వేసేక్రమంలో తలపండిన సైకాలజిస్ట్‌లకే వెన్నులో చలిపుట్టుకొస్తుందని చెప్పక తప్పదు. నాలుగేళ్ల సహజీవనం తర్వాత ఓ మనిషి తన జీవన సహచరిని కుట్ర పూరితంగా ఆత్మహత్యకు ప్రేరేపించడం కాదు, క్షణికావేశంలో హత్య చేయడమే కాకుండా ఒక జంతువును నరికినట్లు ఇంత పాశవికంగా ముక్కలు ముక్కలుగా నరికిచంపడం సదరు శరీర భాగాల్లో కొన్ని ఇంకా ఫ్రిజ్‌లో ఉన్నప్పటికీ మరో యువతితో ఆ ఇంట్లోనే ఆనందంగా గడపడం రాక్షసులను సైతం మరిపించేదేననిచెప్పక తప్పదు. ఈ మధ్యకాలంలో ఈ అత్యంత కిరాతక ప్రవృత్తి ప్రేమికుల నుండి వివాహేతర సంబంధాల వలలో చిక్కుకున్న వారికి వ్యాపిస్తున్న నేపథ్యంలో తమ అక్రమ లైంగిక సంబంధాలను కప్పిపుచ్చుకోవడానికి తమ జీవిత భాగస్వాములను సైతం ఆనవాళ్లు లభ్యం కాకుండా చేయడం కోసం ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్న వైనం గుండెలను పిండేస్తోంది. ఈ నేపథ్యంలో వారిలో ఈ అమానవీయ రాక్షస ప్రవృత్తిని కలిగిస్తున్నదెవరో తెలుసుకోలేకపోతే పరిస్థితులు మరింత విషమించి మహిళల జీవనం మానవమృగాల మధ్య దినదిన గండంగా మారే ప్రమాదం లేకపోలేదు. ఇలాంటి హేయమైన నేరాలు జరిగినప్పుడు నేర పరిశోధనలో భాగంగా సంబంధిత అధికారులు నేరస్తులను ఇంటరాగేట్ చేస్తున్నప్పుడు వెబ్ సిరీస్, నెట్‌ఫ్లిక్స్, ఓ.టి.టిల్లో క్రైమ్ సీరియల్స్ తమకు ప్రేరణ అని, ఇంటర్నెట్ ద్వారా ఎలా హత్య చేయవచ్చు? మృత దేహాన్ని ముక్కలుగా ఎలా నరకవచ్చో అనేక సార్లు చూడడం ద్వారానే చేయగలిగామని చెప్పడం గమనార్హం. అలా చేయడానికి అవసరమైన ధైర్యాన్ని కూడగట్టుకోవడానికి వారికున్న మద్యం, మత్తుపదార్థాల అలవాటు వెన్నుదన్నుగా నిలుస్తోందని నేరస్తుల నేర చరిత్ర రుజువు చేస్తోంది. మరోవైపు క్షుద్రశక్తులను ఆవాహన చేసుకోవడం ద్వారా మానవాతీత శక్తులను వశం చేసుకోవడానికి నరబలే మార్గమని నమ్మిన మూర్ఖులు ఒకరిద్దరు తోటి మనుషులను మాయచేసి మభ్యపెట్టి అత్యంత కిరాతకంగా ముక్కలు ముక్కలుగా నరికి నరమాంస భక్షణకు పూనుకున్న ఉదంతం మనిషి రాక్షసుడిగా రూపాంతరం చెందుతున్న వైనాన్ని తేటతెల్లం చేస్తోందని చెప్పక తప్పదు. మెజారిటీ సందర్భాల్లో ఈ అత్యంత హేయమైన హత్యలకు అక్రమ వివాహేతర లైంగికసంబంధాలే కారణాలుగా మారుతున్న క్రమంలో సామాజికవేత్తల తోడ్పాటుతో వాటి మూలాల్లోకి వెళ్లి సదరు అమానవీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. మరోవైపు సమాజ నిర్మాణానికి మూలమైన కుటుంబంలో ప్రతి తల్లిదండ్రీ ఉగ్గుపాలతోనే తమపిల్లలకు తోటి మనుషులనుప్రేమించే తత్వాన్ని, నైతిక విలువలతో జతచేసి అందించాలి. అడాలసెంట్ ఏజ్‌లో తమ పిల్లల శారీరక, మానసిక స్థితిలో వచ్చే మార్పుల ఫలితంగా వారి లైంగిక ప్రవర్తనను అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు వారిని మంచి మార్గంలో నడిపించడానికి అవసరమైన స్ఫూర్తినీ, మార్గదర్శకత్వాన్ని, తల్లిదండ్రులుగా వారికి అందించాలి. ముఖ్యంగా పిల్లలు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో నిరంతర నిఘాతో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. మరోవైపు ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పాఠశాల స్థాయి నుండే నైతిక విలువలతోపాటు శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించే విద్యావిధానాన్ని రూపొందించాలి. తద్వారా పసితనం నుండే మూఢనమ్మకాల ఊబిలో చిక్కుకుండా యువతను కాపాడాలి. దేశంలోని జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల్లో బాబాలు, అఘోరాలు, క్షుద్రశక్తుల మనుగడకు ఊతమిచ్చే భూతవైద్యం లాంటి కోర్సులను విద్యాప్రణాళిక నుండి తొలగించాలి. కృత్రిమ మేధస్సుతో విజ్ఞానపు కిటికీ ద్వారా ఈ సమాజంలోకి వెల్లువలా ప్రవేశిస్తున్న వెబ్‌సిరీస్, నెట్‌ఫ్లిక్స్, ఓ.టి.టి అమెజాన్ లాంటి ప్లాట్‌ఫాంలు అశ్లీలాన్ని భయంకరమైన నేరప్రవృత్తినీ, ఉన్మాదంతో కూడిన వారి హేయమైన లైంగిక వాంఛలను తీర్చుకోవడానికి ఉపయోగపడే మార్గాలను ఈ దేశ యువత మనస్సుల్లోకి చొప్పిస్తున్నాయనేది నిర్వివాదాంశమే. దీనికి కొనసాగింపుగా అవధుల్లేని ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌ల అందుబాటు ఫలితంగా ఈ రాక్షస ప్రవృత్తి సోషల్ మీడియా ద్వారా వైరలై అందరి మనస్సుల్లోకి ఈ విషాన్ని శరవేగంతో చేరవేస్తోంది. అందుకే ఇంటర్ నెట్ అనుసంధానంతో నడుస్తున్న నెటవర్క్‌లన్నీ స్వీయనియంత్రణను పాటించడం ద్వారా సమాజానికి హాని కలిగించే కంటెంట్‌తో కార్యక్రమాలను రూపొందించకుండా ఉండాలి. ఇది సాధ్యంకానప్పుడు ప్రభుత్వమే వాటిని సెన్సార్ ద్వారా తొలగించాలి. అంతేకాకుండా సదరు అమానవీయ ఘటనలను జరగకుండా నిరోధించడానికి కఠినమైన చట్టాలను రూపొందించడమే కాకుండా త్రికరణశుద్ధిగా వాటిని అమలుపరచాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులద్వారా నేరస్తులను విచారించి కఠిన శిక్షలను విధించాలి. పత్రికలూ, ప్రసార సాధానాలు సైతం తమవంతు సామాజిక బాధ్యతగా మనుషుల్లో ఇలాంటి హేయమైన హింసా ప్రవృత్తిని అరికట్టడానికి అవసరమైన అవగాహనను కలిగించాలి. ●



# పశ్చిమ దేశాలకు ఇరాన్ హెచ్చరిక

కనుమ ఎల్లారెడ్డి

నేడు ప్రపంచమంతా అణు ఆయుధాలు నిషేధం కొనసాగుతున్నాయి. అయితే ఇది పేరుకే ఉంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య హోరాహోరీగా సాగుతోన్న యుద్ధంలో అణు ఆయుధాలు భారీగా రెండు దేశాలు ఉపయోగించాయి. గత సంవత్సరం ప్రారంభమైన యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అణు ఆయుధాల వినియోగం వలన కావలసినంత నష్టం కూడా రెండు దేశాలు మూటగట్టుకున్నాయి. మరి అలాంటప్పుడు అణు నిషేధం ఎక్కడ? రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచాన్ని వణికిస్తోంది. ఇప్పుడు విశ్వమంతా భయం, భయంతోనే ఉంది. ఏ దేశం ఎప్పుడు అణుదాడి చేస్తుందో అని వణికిపోతున్నాయి. ఏ దేశం అణు ఆయుధాలు చేయకూడదని ఒక ఒప్పందం ఉంది. అణు ఆయుధాలు చాలా వరకు ప్రతి దేశంలోనూ ఉన్నాయంటే అవి వాటి రక్షణ కోసమేనని తెలుస్తోంది. ఇటీవలే ఇరాన్ తాజాగా ఓ ప్రకటన వెలువరించింది. దాని ఉద్దేశం ఏమనగా ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేస్తే పశ్చిమ దేశాలు దానిని అడ్డుకోలేవని, మేము అణు ఆయుధాలు తయారీకి ఉపక్రమిస్తే పశ్చిమ దేశాలు అడ్డుకోలేవని, మేము తయారు చేసి తీరుతాం, మా భద్రతకు అణు ఆయుధాలు ఎంతో అవసరమని ఇరాన్ నేత ఖోమెని వక్కాణించారు. పశ్చిమ దేశాలయిన బ్రిటన్, నార్వే, ఐస్‌లాండ్, స్విజర్లాండ్, కెనడా మొదలగు దేశాలు అడ్డుకోజాలవని చెప్పారు. అంటే ఇరాన్‌లో అణు ఆయుధాలు ఉన్నాయని, ఆ దేశాలు అనుమానిస్తున్నాయి. ఈ దిశలో ఖోమెని అణు కార్యక్రమాలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖోమెని స్పందిస్తూ టెహరాన్ అణు ఆయుధాలపై ఊహాగానాలు ఉన్నాయి. అయితే మా దేశంలో పశ్చిమ దేశాలు అనుకున్నంత అణు ఆయుధాలు ఏమీ లేవు. వాటిలో అసలు నిజం లేదు. మా దేశ భద్రతకు పౌరుల సంక్షేమానికి మేము ఎవరికీ వెరవం. అణు ఆయుధాలు అవసరం అని మా దేశానికి అత్యంత ప్రయోజనకరమని తెలిసే వాటి తయారీకి మేము ఎప్పుడూ సిద్ధమే. అప్పుడు ఎవరూ మమ్ములను అడ్డుకోలేరు. అందుకు సంబంధించిన మౌలిక వసతులపై దాడి చేస్తే మాత్రం సహించం. ఇది పశ్చిమ దేశాలు తెలుసుకుంటే మేలు అనిఖోమెని స్పష్టం చేశారు. 2015 నుంచి అణు ఒప్పందాన్ని పునరుద్ధరించేందుకు టెహరాన్, వాషింగ్టన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని భోగట్ట. అదే జరిగితే అమెరికా సహాయాన్ని ఇరాన్ పొందినట్లే. ఎందుకంటే ఇరాన్, అమెరికాల మధ్య పెట్రోల్ ఒప్పందం ఉంది. పెట్రో ఆగిపోతే అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతుంది. అలాగే ఇరాన్‌కు అమెరికా సహాయం అవసరం. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవాలంటే ఇరాన్, అమెరికాకు భారీగా పెట్రోల్ దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్‌లో పెట్రోల్ ఉత్పత్తులు పెచ్చు. పెట్రోల్ ఆ దేశ జీవనాధారం. నేడు విశ్వంలో చాలా వరకు పెట్రోల్ ఇరాన్ నుంచే సరఫరా అవుతోంది. అందుకే ఇరాన్ మా దేశ భద్రతకు మేము ఆ సొంతం అణు ఆయుధాలు తయారు చేసుకుంటే తప్పు లేదు అని స్పష్టం చేసింది. పశ్చిమ దేశాలు అనుకున్నట్లుగా మా దగ్గర భయానక అణు ఆయుధాలు ఏమీ లేవు అని ఖోమెని స్పష్టం చేశారు. ●

# ప్రమాదాలను నివారించడంలో రైల్వేశాఖ నిర్లక్ష్యం!

డాక్టర్ కోలాహలంరామ్

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటనలో 260 మందికి పైగా ప్రయాణికులు తమ విలువైన ప్రాణాలను కోల్పోయారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇది అత్యంత దురదృష్టకరం. జాతీయ విపత్తు నివారణ దళం (ఎన్డీఆర్ఎఫ్) ఇతర స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, పరిసర ప్రాంత యువకులు సకాలంలో స్పందించిన తీరు అద్వితీయం. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వశాఖ, సమీక్ష శాస్త్రీయ పంథాలో జరగలేదు. రైల్వే భద్రత, సామర్థ్యం పెంచే మౌలిక వసతుల కల్పనపై విధాన నిర్ణేతలు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరం. మౌలిక, సాంకేతిక యంత్రాంగాన్ని మెరుగుపరచడం, వ్యవస్థీకృత అంచనా చేపట్టడం ద్వారా రైల్వే భద్రతకు రైల్వేశాఖ భరోసా కల్పించాలి. కానీ అలా జరగలేదు. భద్రతా వ్యవస్థలో లోపాలు అనేకం క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. వాటిని భవిష్యత్తులో గుణపాఠంగా స్వీకరించి, పనితీరును మెరుగుపరిచేందుకు కృషి జరగాల్సి ఉంది. ప్రమాదాల కారణాలపై పూర్తిగా సాంకేతిక, వృత్తినిపుణుల ద్వారా మాత్రమే అంచనా వేయించడానికి బదులుగా, రాజకీయ నాయకులు తమతమసొంత అభిప్రాయాలు చెబుతున్నారు. ఈ సంఘటనలపై ఉగ్రవాదుల కుట్ర ఉందని కొందరూ, ఫలానా మతం వారే కారణమని మరికొందరు ఎవరికి తోచినట్లు వారు బాధ్యతారహితంగా కామెంట్లు చేశారు. దీనితో కొన్ని అరాచక, మతోన్మాద, అసాంఘిక శక్తులు సోషల్ మీడియాలో రెచ్చిపోయాయి. అనేక అసత్యాలను, అభూత కల్పనలకు తెరతీశారు. ఈసంఘటనలో సాంకేతిక వ్యవస్థాపరమైన అంశాలను పట్టించుకోకుండా ప్రభుత్వం సీనియర్ నేతలు ఎక్స్‌గ్రేషియాలు ప్రకటించడంపైన సానుభూతి వచనాలపైనే దృష్టి పెడుతున్నారు. గతంలోరైల్వే భద్రతపై డాక్టర్ అనిల్ కాకోద్కర్ నేతృత్వంలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష కమిటీ 2012లోనే పలు కీలకమైన సూచనలు చేసింది. వాటిలో ముఖ్యమైనవి రైల్వే భద్రతపై స్వతంత్ర సాధికార సంస్థ ఏర్పాటు చేయాలి. డిజైన్లు, ప్రమాణాలపై పరిశోధనలు బలోపేతం చేయడం అవసరమనీ పేర్కొంది. అలాగే యావత్తు ట్రంక్ రూట్లలో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం అందులో ముఖ్యమైన సూచన కూడా ఉంది. ఈ సిఫారసును అందిన దశాబ్దకాలం తర్వాత కూడా వాటిని రైల్వేశాఖ అమలు చేయలేకపోయింది. ఇది పూర్తిగా రైల్వేశాఖ వైఫల్యంగానే చెప్పుకోవాలి. ట్రంకు రూట్లలో పెరిగిన రైళ్లరద్దీ, జవాబుదారీతనం లేకపోవడం అనేవి భద్రతా విషయంలో ఆందోళన కలిగిస్తున్నాయి. బుల్లెట్ రైళ్లు, వందేభారత్‌లు ఎడాపెడా ప్రారంభించే ముందు భద్రత మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. కానీ మన రైల్వేశాఖ బద్ధకం, నిర్లక్ష్యవైఖరే ప్రధాన కారణం. ఈపాటికే రద్దీగా ఉన్న సెక్షన్లలో దూరప్రాంత రైళ్లవేగం పెంచడం వల్ల స్వల్ప, మధ్యస్థ దూరాలు ప్రయాణించే రైళ్లరాకపోకల వేగం తగ్గిపోతుంది. అల్పాదాయ వర్గాల ప్రయాణికుల సరుకు రవాణా



దెబ్బతింటాయి. తరచుగా, ఒకవైపు రైళ్లలో రద్దీ 125 నుంచి 150 శాతం అధికంగా ఉంటున్నది. దీనితో ప్రమాదాల్లో మృతుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఇలాంటి దురదృష్టకర ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు దీనికి రైల్వేశాఖ కుంటిసాకులు వెతకటం మాని, పూర్తి బాధ్యత వహించాలి. రైల్వేశాఖలో వివిధ సంస్థలు, వ్యవస్థలు, అధికారుల మధ్య సాంకేతిక సెక్షన్ల మధ్యసహకారం, సమన్వయం లోపించింది. ఈ విపత్కర పరిస్థితుల్లో కీలక విషయాలపై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరాన్ని ఒడిశా ప్రమాదం మరోసారి నొక్కి చెప్తుంది. హడావుడిగా దర్యాప్తును సిబిఐకి బాధ్యత అప్పగించి చేతులు దులుపుకున్నారు. దానికన్నా సమస్యపై వ్యవస్థీకృత సాంకేతిక అంచనా వేయడం ముఖ్యం. సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యంపై నైరుతి రైల్వే చీఫ్ ఆపరేషన్ మేనేజర్ ఫిబ్రవరి 9న ఇచ్చిన నివేదికను ఇక్కడ మరోసారి ప్రస్తావించాలి. మైసూర్ డివిజన్‌లోని బీరూర్ చిక్‌జజూర్ సెక్షన్‌లో హోసదుర్గ రోడ్‌స్టేషన్ వద్ద సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, ఓ గూడ్స్‌రైలును ఢీకొనే ప్రమాదం కనురెప్పపాటులో తప్పింది. దాన్ని చూసైనా రైల్వేశాఖ సిగ్నలింగ్ వ్యవస్థపై సమగ్రమైన సమీక్ష జరిపించాల్సి ఉండే. కానీ జరిపించిందా? అన్నప్రశ్న ఇక్కడ ఎదురవుతుంది. ప్రమాదాలు పదే పదేజరగకుండా చూసేందుకు రైల్వేశాఖ తన విధానాలపై కార్యక్రమాలపై ఆత్మపరిశీలన జరుపుకోకుండా ప్రమాదాలకు మానవ తప్పిదాలు కారణమని చెప్పడానికి ఒక పబ్లిక్ రిలేషన్స్ శాఖను ఎంచుకుంది. మన కేంద్ర ప్రభుత్వం ఎంతసేపూ రైల్వే ఆస్తుల ప్రైవేటీకరణపై దృష్టి పెట్టింది. ప్రభుత్వం రైల్వే ఆస్తులు అమ్ముకుంటే వచ్చే లాభాలపై తన దృష్టిని కేంద్రీకరించింది. పైగా కిందిస్థాయి ఉద్యోగులను బాధ్యులుగా చేసి తన పబ్బం గడుపుకుంటుంది. రైల్వే మార్గాల నిర్వహణకు సంబంధించిన ఉద్యోగాల్లో ఇప్పటికి 60 శాతం ఖాళీలు ఉన్నట్లు రైల్వే భద్రతపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ లోపాన్ని ఎత్తిచూపింది. దీనివల్ల రైలు పట్టాల తనిఖీ, నిర్వహణపై చాలా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. దాదాపు మూడు లక్షల దాకా ఉన్న ఇతర ఖాళీలను వెంటనే భర్తీ చేయకపోవడం మరో పెద్దలోపం. దీనితోపాటు రెగ్యులర్ కాకుండా కాంట్రాక్టు సిబ్బందితో పనులు జరిపించడం కూడా సరికాదని తేల్చిచెప్పింది. ఈ సందర్భంలో పీపుల్స్ కమిషన్ ఆన్ పబ్లిక్ సెక్టార్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కొన్ని ముఖ్యమైన ఈ సిఫారసులను చేసింది. వాటిని ఎందుకు అమలుపరచలేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే ఒడిశా ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం రైల్వే మంత్రిత్వశాఖ తప్పక బాధ్యతవహించాలి. ఇప్పటికైనా రైల్వే వ్యవస్థ దిద్దుబాటుకు చర్యలు చేపట్టాలి. లక్షల మంది ప్రయాణించే స్వల్పదూరాలకు వెళ్లే వేగంపై వందే భారత్ సూపర్ ఫాస్ట్ రైళ్ల ప్రతికూల ప్రభావాన్ని రైల్వేకోర్టు అంచనా వేయాలి. అలాంటి సూపర్ ఫాస్ట్‌రైళ్లను ప్రవేశపెట్టేముందుపట్టాలు, సిగ్నలింగ్ వ్యవస్థల పరిస్థితిని ముందుగా నిర్ధారించుకోవాలి. గత ఫిబ్రవరి 8న నైరుతి రైల్వేలో, మొన్న ఒడిశాలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో రైల్వేశాఖ వేగం కన్నా ప్రజల భద్రత మీదికి ఎక్కువ దృష్టి మళ్లించాల్సి ఉంటుంది. ఉద్యోగ ఖాళీలను తక్షణం భర్తీ చేయాలి. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చి వారిలో జవాబుదారీతనం కల్పించాలి. రైల్వే బోర్డులను మంత్రుల నియంత్రణ నుంచి తప్పించి పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించాలి. రైల్వేబడ్జెట్‌ను, గతంలో అనుసరించినట్లుగా కేంద్ర బడ్జెట్ నుంచి విడదీయాలి. అప్పుడే కొంత వరకు రైల్వేశాఖ మెరుగైన సేవలను ప్రయాణికులకు అందించగలుగుతుంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



హిమాలయ వాసి, దేవదేవుడు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామదూత స్వామి వారి జన్మదిన వేడుకలు సందర్భంగా పాదపూజా కార్యక్రమం నిర్వహించబడును. 18-6-2023 ఆదివారం ఉదయం 10 గంటల నుండి స్థలం కొత్తపేట మండలం మోడేకుర్రు మా ఇంటి ఆవరణలో జరుగుతుంది. వివరములకు వట్టికూటి గోవిందరావుని సంప్రదించండి : 9949557988, 8186878829 పాదపూజ అనంతరం భక్తులు అందరూ స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించవలెను.

ఇట్లు
**శ్రీమతి & శ్రీ**
**వట్టికూటి లలిత గోవిందరావు**




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం జూన్ 13 2023



## అంగరంగ వైభవంగా శ్రీకోదండ రామాలయం, విగ్రహ ప్రతిష్ఠ



**తాళ్ళపూడి, జూన్ 12, (ప్రభాతవార్త):** అంగరంగ వైభవంగా పోచవరంలోని శ్రీ కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి. ప్రముఖులు వెంకట రామ ప్రసాద్ అధ్వర్యంలో టీటీడీ ఆగమ శాస్త్ర పండితులచే సీతారామ లక్ష్మణ హనుమత్ విగ్రహాలను, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు.
దాదాపుగా 4 రోజుల పాటు వివిధ పూజా కార్యమాల అనంతరం సోమవారం ఉదయం భక్తుల జై శ్రీరామ్ అనే జయ జయధ్వానాల మధ్య నూతన ఆలయ ప్రాంగణంలో భక్తులు సందడి చేశారు. పూర్తిగా దాతలు విరాళా లతో కోటి రూపాయల పైగా వెచ్చించి చేపట్టిన ప్రతిష్ఠ కార్యక్ర మం విజయవంతంగా సాగింది. స్థానిక భక్త జనం సర్పంచ్ దంపతులు కాకర్ల వెంకటేశ్వరరావు హేమలత, సొసైటీ అధ్యక్షులు దొరబాబు, తదితర 25 మందికి పైగా కుటుంబాల వారు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. పోచవరం గ్రామ ఆడపడుచులు బంధువులు పాల్గొన్నారు.

**అంతా మంచి జరగాలని కోరుకున్నా: హెూమ్ మంత్రి వనిత**
ఆ శ్రీరాముడు అందరికి మంచి చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వానికి మంచి జరగాలని కోరుకున్నట్లు తాళ్ళపూడి మండలం పోచవరం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర హెూమ్ శాఖా మంత్రి డా.తానేటి వనిత అన్నారు. పోచవరంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో ప్రతిష్టా కార్యక్రమానికి ఆమె విచ్చేసారు. ఈ సందర్భంలో మండల వైకాపా నాయకులు కాకర్ల వెంకటేశ్వరవు సర్పంచ్ హేమలత దంపతులు, సొసైటీ అధ్యక్షులు దొరబాబు, వైకాపా నాయకులు మంత్రికి స్వాగతం పలికారు. జెడ్పి వైస్ చైర్మన్ శ్రేలేఖ, ఎంపీపీ పోసిరాజు వివిధ గ్రామాల నాయకులు మంత్రి వెంట ఉన్నారు. గ్రామానికి విచ్చేసిన మంత్రి ఆలయంలో దర్శనం అనంతరం మెమొంటో అందచేశారు.

## వేట విరామానికి తూట్లు

**- గడువుకు ముందే వేట - భారీగా మత్స్య సంపద లభ్యం - కన్నెత్తి చూడని మత్స్యశాఖ అధికారులు - కాకినాడ - అద్దరిపేట బీచ్ రోడ్డులో ట్రాఫిక్ జామ్**



**యు.కొత్తపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):** సముద్రంలో మత్స్య సంపద అభివృద్ధికి రెండు నెలలపాటు ప్రభుత్వం వేటను నిషేధించింది. ఏప్రిల్ 14 అర్ధరాత్రి నుండి జూన్ 14 అర్ధరాత్రి వరకు రెండు నెలలు ఈ వేట నిషేధం కొనసాగుతుంది. అటువంటిది వేట నిషేధ సమయం గడువు ముగియక ముందే ఉప్పాడ, అమీనా బాదు తీర ప్రాంతంలో మత్స్యకారులు బోట్లపై వేట సాగించారు. దీంతో సోమవారం టన్నులకొద్దీ చేపలు (కాణా గొరస), టైగర్ రొయ్యలు లభ్యమవడంతో అమ్మకాలు కొనుగోళ్లతో తీర ప్రాంతం కిటకిటలాడింది. గడువుకు ముందే వేటకు వెళ్లడంతో భారీగా మత్స్య సంపద లభించడంతో వందలాది లారీలు తీరప్రాంతానికి చేరుకున్నాయి. కేరళ, తమిళనాడు, కర్ణాటకతో పాటు పలు ఇతర రాష్ట్రాలకు తరలించారు. చేపల విక్రయాలను బీచ్ రోడ్డుపైనే నిర్వహించడంతో కాకినాడ - అద్దరిపేట బీచ్ రోడ్డులో అమీనాబాద్ తీర ప్రాంతంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. మత్స్యకారుల అంచనా ప్రకారం సుమారు రూ. 2 కోట్ల పైగా అమ్మకాలు, కొనుగోలు జరిగినట్లు సమాచారం. గడువుకు ముందే వేట సాగించినా, అమ్మకాలు కొనుగోలు యధావిధిగా సాగుతున్నా సంబంధిత మత్స్యశాఖ అధికారులు కన్నెత్తి చూడలేదు. దీంతో భారీగా ముడుపులు అందడంతోనే మత్స్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



## ఫైనల్లో విజయం సాధించిన కెవిఆర్ టీంకి ఎమ్మెల్యే గొల్లపల్లి అభినందనలు

**యానం, జూన్ 12, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్లో సీయా చెమ్-2023, క్యాప్ టి-12 సూపర్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీలను గెలుచుకున్న కనకాల పేట కెవిఆర్ జట్టును ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అభినందించారు. రెండు ట్రోఫీలు గెలుచుకున్న సందర్భంగా తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే అశోక్‌ని కె.వి.ఆర్ టీం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి క్రికెట్ ట్రోఫీలను ఆయన చేతుల మీదుగా అందుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కోరారు. క్రీడాకారుల అభ్యున్నతి కోసం తాను ఎప్పుడు సహాయ సహకారాలు చేసేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం జట్టు కెప్టెన్ని నాని మరియు క్రీడాకారులను ఎమ్మెల్యే సాలువలతో సత్కరించారు.

## పవన్ కళ్యాణ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన బత్తుల



**కోరుకొండ, జూన్ 12, (ప్రభాతవార్త):** మంగళగిరిలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయ విస్తరణ కోసం భూమి పూజ, ధర్మ పరిరక్షణ, ప్రజా క్షేమాన్ని ఆకాంక్షిస్తూ చేపట్టిన యాగానికి తాను పాల్గొని పూజ అనంతరం ఇటీవల నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాల పై ఇష్టాగోష్టిగామాట్లాడుకోవడం జరిగిందన్నారు. రాజానగరంలో నియోజకవర్గంలో ఇటీవల కాలంలో తమ కుటుంబం చేపట్టిన అనేక కార్యక్రమాలు నా దృష్టికి వచ్చాయని, అభినందిస్తూ,పార్టీ అభివృద్ధి కోసం గెలుపు కోసం క్షేత్రస్థాయిలో మరింత శ్రమ పడాల్సిన అవసరం ఉందని, ప్రజలకు అండగా ఉండడానికి మరింతబాధ్యతాయుతంగా ముందుకు వెళదామని పవన్ కళ్యాణ్ బత్తుల బలరామకృష్ణకు సూచించడం జరిగిందన్నారు.

## కోటి 50 లక్షలతో గోష్పాద క్షేత్రం వద్ద గోదావరి బండ్ సుందరీకరణ పనులు : హెూంమంత్రి వనిత వెల్లడి

**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 12, (ప్రభాతవార్త):** కొవ్వూరు పట్టణమంతా సుందరీకరణతో తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇదే విషయంపై సోమవారం రాష్ట్ర హెూం మంత్రి డాక్టర్ తానేటి వనిత రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి తో చర్చించారు. అనంతరం ఇరువురు అధికారులతో కలిసి కొవ్వూరు పట్టణ మంతా పరిశీలించారు. ఏ ప్రదేశంలో ఎలాంటి అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులు చేయాలని స్థలాలను పరిశీలించి అభిప్రాయాలను సేకరించారు. గోష్పాద క్షేత్రం కుడి, ఎడమ రెండువైపులా కోటి 50 లక్షల రూపాయలతో సుందరీకరణ పనులు చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ పనులని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినమైన జులై 8 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గోదావరి మాత విగ్రహం వద్ద సుందరీ కరణ పనుల్లో భాగంగా 'ఐ లవ్ కొవ్వూరు' అని నిర్మించాలని హెూంమంత్రి అధికారులకు సూచించారు. కొవ్వూరు నాలుగో వార్డ్‌లో జిమ్, పిల్లలకు ఆట వస్తువులు వంటి ఏర్పాటు చేయాలని, శివానంద పార్కులో స్కేటింగ్ వీలుగా చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ రోడ్లో గ్యారేజ్ పక్కగా ఈట్ అండ్ ఫుడ్ స్ట్రీట్కు ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నారు. విజయ్ విహార్ సెంటర్ నుండి మెయిన్ రోడ్‌లో డివైడర్ మొక్కలతో పాటు గ్రానైట్‌తో క్లాడింగ్ చేసి సుందరీకరణ చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు రుడా వైస్ చైర్మన్ బి బాలస్వామి సెక్రటరీ వీ శైలజ వల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, నియోజవర్గ ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.



## వైవోపేతంగా ముత్యాలమ్మ తల్లి జాతర



**అమలాపురం రూరల్, జూన్ 12, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం నడిపూడి గ్రామ దేవతగా పేరొందుతున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహెూత్సవాలు సోమవారం రాత్రి అత్యంత వైభవోపేతంగా జరిగాయి. సాంప్రదాయం ప్రకారం అమ్మవారి పుట్టింటి వారు, అత్తింటి వారు కలిసి సారెలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గరగ నృత్యాలు, శక్తి వేషాలు, తీన్మార్ డప్పులు, మేళతాళాల నడుమ అమ్మవారి జాతర పురవీధుల గుండా సాగింది. అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గ్రామాన్ని కంటికి రెప్పలా కాపలాడుతుందన్న నమ్మకంతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. రెండు రోజులపాటు జరిగే ముత్యాలమ్మ తల్లి జాతర మహెూత్సవాల్లో భాగంగా మంగళవారం తీర్థ మహెూత్సవాలు కూడా ఘనంగా జరగనున్నాయి. చుట్టు ప్రక్కల గ్రామాలైన పాలగుమ్మి, నల్లమిల్లి, జనుపల్లి, ఈదరపల్లి, బండారులంక, అమలాపురం పట్టణంతో పాటు పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా తాలూకా ఎస్సై అందే పరదేశి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించిన జనసేన



**అయినవిల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):** పవన్ కళ్యాణ్ దూకుడు పెంచారు. పార్టీలో చైతన్యం దింపే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే అంతో ఇంతో పట్టున్న స్థానాల్లో పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు దిశగా ముందడుగు వేస్తుంది జనసేనా. ఇందులో భాగంగే వారాహి టూర్ పోస్ట్ షెడ్యూల్.ఈనెల 14 నుంచి జరిగే వారాహి యాత్ర కోసం (మిగతా 7వ పేజీలో)

## ప్రశ్నిస్తే కేసులా...

**- పవన్‌ను అడ్డుకోవడం అసమర్ధ చర్య**
**- ప్రభుత్వంపై మండి పడ్డ మెట్ల**



**అమలాపురం టౌన్, జూన్ 12, (ప్రభాతవార్త):** ఇంతవరకూ ఇంత అసమర్ధ ప్రభుత్వం చూడలేదని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే కేసులా, పవన్ పర్యటన అడ్డుకోవడం అసమర్ధ చర్య అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరుపై రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు మండిపడ్డారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సెక్షన్ 30 అమలు చేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన ను అడ్డుకోవాలని చూడటం పిరికిపంద చర్య అన్నారు. త్వరలోనే టిడిపి అధికారంలోకి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త అంటూ కొంత మంది అధికారులకు రమణబాబు మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికయినా జగన్ ప్రభుత్వం ఇటువంటి అప్రజాస్వామిక చర్యలు వదులుకోవాలని ఆయన సూచించారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ నిరంకుసత్వ విధానాలు వైసీపీ ప్రభుత్వం విడనాడకపోతే భారీ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. కర్రి దత్తుడు, కుసుమ సూర్య మోహన్ రావు, నల్లా స్వామి, తిక్కిరెడ్డి నేతాజీ, భాస్కర్ల రామకృష్ణ, బొర్రా చిట్టిబాబు, పెదిరెడ్డి నాయుడు, వల వల శివరావు, సాధనాల అది శేషు, జయంతి సురేష్, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రౌతులపూడి ఇన్చార్జి ఎంఈఓగా శ్రీనివాస్



**రౌతులపూడి, జూన్ 12 ( ప్రభాతవార్త ):** రౌతులపూడి ఇన్చార్జ్ ఎంఈఓగా కోటనందూరు ఎంఈఓ ఏ.శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయనకు ములగపూడి, రౌతులపూడి హెచ్ఎంలు గాడి కొండబాబు, కోళ్ల రాంబాబు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ఎండలు తీవ్రత దృశ్య ఈ నెల 17 వరకు ఒంటిపూట బడులు జరుగుతాయన్నారు.

# మండల అభివృద్ధి అధికారిగా కృష్ణమోహన్ బాధ్యతలు స్వీకరణ



**అల్లవరం, జూన్ 12, (ప్రభాతవార్త):** అల్లవరం మండల అభివృద్ధి అధికారిగా బిఎస్. ఎస్. ఎస్. కృష్ణమోహన్ సోమవారం బాధ్యత స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండల సూపర్డెం ట్‌గా పనిచేసి పదోన్నతి పై అల్లవరం మండలానికి వచ్చాను అని అన్నారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలులో మండలం ఉన్నత స్థానంలో నిలుపుతానని చెప్పారు. మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ వాలంటీర్లుకు సన్మానం



**రాజానగరం, జూన్ 12, (ప్రభాతవార్త):** వాలంటీర్లు అందించిన సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వారిని సన్మానించడం జరుగుతుందని తూర్పు గోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసన సభ్యులు రాజా పేర్కొన్నారు. శ్రీకృష్ణపట్నం గ్రామ సచివాలయం నందు ఉత్తమ సేవలు అందించిన వాలంటరీలకు సేవ రత్న, సేవా మిత్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించారన్నారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వరుసగా నాలుగో ఏడాది నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని,వారి సేవలు వెల కట్టలేనివని, ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లి అందించడం జరుగుతుందన్నారు. శ్రీకృష్ణపట్నం గ్రామ సచివాలయ పరిధిలో మొత్తం 22 మందికి అవార్డులు లభించాయని అందులో ఒకరికి సేవా రత్న అవార్డు, మిగిలిన 21 మందికి సేవా మిత్ర అవార్డులు లభించయన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి పెద్ద వెంకన్న,మందారపు వీర్రాజు, బత్తిన కరుణాకర్, కమ్మిడి సోమరాజు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# కనకాలపేటలో ఉచిత దంత వైద్య శిబిరం

**యానం, జూన్ 12, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం కనకాలపేట ప్రభుత్వ పాఠశాలలో జూన్ 19న రాహుల్ గాంధీ బర్త్ డే సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరంని కాటంశెట్టి వెంకట రామమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు యానం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్థాని దినేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కోనసీమ కిమ్స్ హాస్పిటల్ పనిచేస్తున్న పదిమంది దంత డాక్టర్లు ఈ క్యాంపులో పాల్గొననున్నారు. ఉదయం 9 గంటల నుండి ప్రభుత్వ పాఠశాలలో చూడనున్నారు. యానాం మరియు కనకాలపేటలో ఉన్న ప్రజలందరూ ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు.

# పుష్కర కాలువ గట్లపై ఆగని అక్రమ నిర్మాణాలు..
# పట్టించుకోని అధికారులు ముడుపులు ముట్టాయనే ఆరోపణలు



**జగ్గంపేట, జూన్ 12, (ప్రభాతవార్త):** తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువను అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు. ఈనెల 7న కాలువ గట్టుపై అక్రమంగా నిర్మాణం చేస్తున్న అక్రమ దారుని పై చర్య తీసుకోవాలంటూ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ జగదీష్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సైకు, మండల రెవెన్యూ అధికారికి జగదీష్ ఫిర్యాదు చేసినప్పటికీ కబ్జాదారుడు జగ్గంపేటకు చెందిన చోటా నాయకుడు అండతో అక్రమ నిర్మాణం తలపెట్టాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరోపక్క అధికారులు పట్టించుకోకపోవడంతో వారికి భారీగా ముడుపులు అందయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకపక్క పుష్కర ప్రధాన కాలువ గట్టుపై ఉన్న మట్టిని తరలించకపోగా మరోపక్క ఖాళీ అయిన స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ స్థాయిలో గండి పడుతుంది. ప్రభుత్వం ఆస్తులు కాపాడవలసిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఎక్కడ ఉంటుందని పరువులు ఆరోపిస్తున్నారు. ప్రజలను ప్రభుత్వ ఆస్తులను, ప్రజా సమస్యలను, చక్కదిదెందుకే ప్రజలు ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. అధికారం చేతి కందిన తర్వాత ఇదే అదునుగా ప్రజాప్రతినిధులు దోచుకో దాచుకో అన్న చందాన తయారవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అధికారం రానంతసేపు ప్రజలను మభ్యపెట్టి అధికారం పొందిన తర్వాత ప్రభుత్వాన్ని పక్కదారి పట్టిస్తూ ప్రజలను మోసం చేస్తూ లక్షలాది రూపాయలు లబ్ధి పొందుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే గోకవరం రోడ్డులో ఉన్న పుష్కర కాలువ స్థలంలో కొంతమంది కబ్జాదారులు షాపులు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో అధికారులు రంగంలో దిగి పనులను నిలుపుదల చేస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని ప్రభుత్వం ఆస్తులను రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# యానాంలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

**యానం, జూన్ 12, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానంలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవంను చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉమా ఎడ్యుకేషనల్ & టెక్నికల్ సొసైటీ , చైల్డ్ లైన్ యానాం ఆధ్వర్యంలో జూన్ 12వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని మెట్టకూరు ఫిషర్ మాన్ పేట నందు బాలలు చే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించే విధంగా కృషి చేయాలని, బాలలు పుస్తకాలు మోయవలసిన వయసులో మూటలు మోస్తున్నారని ఇలాంటి బాలకార్మిక వ్యవస్థ వలన బాల్యంలో పిల్లలు అనేక మానసిక ,శారీరక వేధింపులకు గురవుతున్నారు బాల్యాన్ని నరకంగా మార్చే ప్రమాదకరమైన వ్యవస్థను ప్రతీ ఒక్కరు వ్యతిరేకించి పిల్లలను చక్కగా చదివించాలని బాలలను కాపాడటం కోసం అనేక చట్టలు రూపొందించారని ఎవరైనా బాలలను అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించిన వారిపై



చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ వలన ఎలాంటి అనర్థాలుకు బాలలు గురవుతారో అనే విషయాలు వివరించారు. అనంతరం బాలందరు ర్యాలీ నిర్వహించి బాలకార్మిక వ్యవస్థను నిర్ములించాలని ,పుస్తకాలు మోసే వయసులో మూటలు వద్దని స్లొగన్స్ చెబుతూ ప్లే కార్డ్స్ పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో చైల్డ్ లైన్ సిబ్బంది కె.దేవి, శ్రీదేవి, ఎచ్. నూకరత్నం. ఎమ్ గీత బి.ప్రసాద్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పు తీసుకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్: ఎంపి వంగా గీత

**కాకినాడ సిటీ, జూన్ 12, (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని కాకినాడ పార్లమెం టు సభ్యురాలు వంగా గీత పేర్కొన్నారు. సోమవారం జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నగరంలో సాలిపేట మున్సిపల్ పాఠశాలలో జిల్లాస్థాయి జగనన్న విద్యా కానుక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, కాకినాడ పట్టణ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ జీ.నాగమణి, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు నాలుగో విడత జగనన్న విద్యా కానుక కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభవేళ విద్యార్థులందరికీ ముందుగా శుభా కాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది పాఠశాల పున: ప్రారంభం తొలి రోజునే జగనన్న విద్యా కానుక కింద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ బ్యాగు, షూస్, యూనిఫామ్, నోట్ పుస్తకాలు, ఆక్స్ఫర్డ్ డిక్షనరీ, బెల్ట్, వర్క్ బుక్ వంటివి అన్ని ఒక కిట్ రూపంలో అందజేయడం జరిగిందన్నారు. పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు చదువుకోడానికి అవసరమైన పుస్తకాలు అన్ని అందిస్తే మరింత ఆసక్తితో పాఠశాలకు హాజరవడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. విద్యార్థుల పేదరికం, తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డు రాకూడదనే ఉద్దేశ్యంతోనే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగంలో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్లను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. దాదాపుగా రూ. 2,500 విలువైన జేవీకే కిట్లను వివిధ స్థాయిలలో నాణ్యత పరీక్షలను నిర్వహించిన అనంతరం విద్యార్థులకు పంపిణి చేయడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లాలో దాదాపు 40కోట్ల రూపాయల విలువైన 1.59 లక్షల మంది విద్యార్థులకు నేటి నుంచి జేవీకే కిట్లులను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నాడు నేడు కింద సుమారుగా రూ. 350 కోట్లతో అదనపు తరగతులు ఇతర మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టినట్లు కలెక్టరు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన మరుగుదొడ్లు లేకనే ఆడపిల్లలో డ్రాప్ అవుట్ సంఖ్య ఎక్కువగా ఉందనే విషయాన్ని గుర్తించి అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. శాలిపేట మున్సిపల్ హైస్కూల్లో మనబడి నాడు నేడు కార్యక్రమం కింద నూతనంగా పది అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పిల్లలు చదువుపై ఎక్కువ దృష్టి పెట్టేందుకు బైజుస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు పంపిణీ చేయడంజరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులకు జగనన్న గోరుముద్ద కింద రాగి జావ, చిక్కితో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లల్లో రక్తహీనత లోపాన్ని అధిగమించేందుకు తోడ్పడుతుందని, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుని ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించే విధంగా కృషి చేయాలని కలెక్టరు తెలిపారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన, మన బడి నాడు నేడు వంటి గొప్ప పథకాలు అమలు చేస్తున్నామని, దూరం ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సరైన ప్రయాణ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న విషయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చాలా మంది విద్యార్థులు, తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వారి విజ్ఞప్తి మేరకు జూలై 8వ తేదీ నుంచి రెండు బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిస్వీఎస్ అన్నపూర్ణ, డిప్యూటీ డీఈవో డానియల్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు సుబ్బలక్ష్మి, తల్లిదండ్రులు కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సచివాలయం సెక్రటరీ మృతి

**గండేపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన గండేపల్లి గ్రామ శివారులో సోమ కంపెనీ వద్ద జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌పై వెళుతున్న సచివాలయం సెక్రటరీ మోటారు సైకిల్ అదుపు తప్పి రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు రాజమండ్రి గ్రామానికి చెందిన కనకాల మూర్తి పిఠాపురం రూరల్ వెల్దుర్తి సచివాలయంలో సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ తిరిగి రాజమండ్రి వెళ్లే క్రమంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోవడంతో తలకు బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే పొన్నాడ



**ముమ్మిడివరం, జూన్ 12, (ప్రభాతవార్త):** విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ వారి చదువుల భారాన్ని భుజాలపై వేసుకుని ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ సందర్భంగా స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సిహెచ్ పరిమళ అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల మౌలిక వసతులు పూర్తిస్థాయిలో మెరుగుపరచడం జరిగిందన్నారు. జగనన్న విద్యా కానుక పథకం ద్వారా విద్యార్థులకు బెల్టులు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, షూస్‌తో కూడిన ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 400 మందికి బాలుర ఉన్నత పాఠశాలలో 450 మందికి కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బొజ్జ రమణశ్రీ ఎంపీపీ కోలా గంగాభవాని జడ్పీటిసి కుడిపూడి శంకర్రావు నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ పెనుమత్స చిట్టి రాజు వేటుకూరి బోసురాజు రెడ్డి శివన్నారాయణ అబ్బా దాసుల శ్రీనివాసరావు విద్యా కమిటీ చైర్మన్‌లు బి శ్రీనివాసరావు పి కృష్ణంరాజులు పాల్గొన్నారు.

# వారాహి యాత్ర విజయవంతం కోసం ప్రార్థనలు



**మామిడికుదురు, జూన్ 12, (ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తలపెట్టిన వారాహి యాత్ర విజయవంతం కావాలని కోరుతూ మామిడికుదురు మండల జనసేన పార్టీ నాయకులు సోమవారం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి ఆలయంలో నాయకుడు కంకిపాటి నరసింహారావు ఆధ్వర్యంలో పూజలు చేశారు.మండల పార్టీ తరపున 116 కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి పొర్లు దండాలు పెట్టి పవన్ కళ్యాణ్ పేరు మీద అర్చన చేయించారు. అనంతరం హోమం నిర్వహించారు. మండల సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, మండల పార్టీ అధ్యక్షుడు జాలెం శ్రీనివాసరాజా,ఎంపీటీసీలు వాసంశెట్టి రమణ, కొమ్ముల జంగమయ్య, పార్టీ నాయకులు కొమ్ముల కొండలరావు, పోతు కాశి, కొమ్ముల మాధవరావు, తెలగారెడ్డి ఏసు, తుండూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కందికుప్పలో జనసేన విస్తృత స్థాయి సమావేశం



**కాట్రేనికోన, జూన్ 12, (ప్రభాతవార్త):** మండల జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం కందికుప్ప గ్రామంలో నూకల దుర్గ బాబు స్వగృహంలో సోమవారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు మోకా బాల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈనెల 14వ తేదీన అన్నవరం నుంచి మొదలయ్యే పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర గురించి అదే విధంగా ఈనెల 20వ తారీఖున ముమ్మిడివరం నియోజకవర్గంలో జరిగే వారాహి యాత్ర, భారీ బహిరంగ సభను జయప్రదం చేయుట గురించి చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర పీఏసీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ విచ్చేసి జనసేన నాయకులను జనసైనికులను వీర మహిళను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం వారాహి యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాయల బలరాం, నూకల మూర్తి, రంబాల చౌదరి బాబు, గంగుమల్ల రవి, ఓగూరి భాగ్యశ్రీ, పిల్లి గోపి, పెమ్మాడి శ్రీను, బల్ల కుమార్, మట్టపర్తి శంకరం, గిడ్డి రత్నశ్రీ ఓగూరి నూతన బాబు, అడపా సాయి పిల్లి రామలక్ష్మి, ఓలేటి శ్రీను, రాగుర్తి ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

## పి కె ఎస్ రెండవ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి




**దేవరపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):** ఈనెల 28వ తేదీన దేవరపల్లి మండలం దుద్దుకూరులో ప్రగతిశీల కార్మిక సమాఖ్య పి కె ఎస్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా 2వ మహాసభను విజయ వంతం చేయాలని పి కె ఎస్ రాష్ట్ర నాయకులు ఎస్.కె మస్తాన్ పిలుపునిచ్చారు. సోమవారం దుద్దుకూరులో యూనియన్ ఆఫీస్ వద్ద మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ మహాసభలకు పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు చిట్టి బాబు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకులు దుడ్డు ప్రభాకర్, విప్లవ రచయితల సంఘం నాయకులు అరసవల్లి కృష్ణ, ప్రజా కళామండలి రాష్ట్ర కార్యదర్శి కోటి, కె ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు ఎం. జాన్ రాజు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని, కార్మికులు కర్షకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి కార్తీక్, కె సత్యనారాయ, ఎస్ కె హసీన్, బాజి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సంస్థలపై అధికారులు దాడులు



**జగ్గంపేట, జూన్ 12, (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామంలో ఉన్న వ్యాపార సంస్థలపై సోమవారం అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో లేబర్ అధికారి రవి ఆధ్వర్యంలో విద్యాశాఖ, పోలీస్ శాఖ, ఐసిడిఎస్ సంయుక్తంగా షాపులపై దాడులు చేశారు. ఈ దాడుల్లో వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న చిన్నారులను గుర్తించి సంబంధిత వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాకినాడ నుంచి ప్రత్యేక టీము వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న చిన్నారులను గుర్తించేందుకు ఈ నెలాఖరు వరకు దాడులు నిర్వహిస్తామన్నారు. దాడుల్లో గుర్తించిన చిన్నారులకు సంబంధించిన యజమానులు జిల్లా కార్యాలయానికి వచ్చి వారి యొక్క సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆయన చెప్పారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ తర్వాత ఆయా షాపుల యజమానులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని రవి అన్నారు.

## జగనన్న విద్యాదీవెన కిట్లు పంపిణీ



**రాజవొమ్మంగి, జూన్ 12, (ప్రభాతవార్త):** రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్.యం.సూరయ్యరెడ్డి ఆధ్వర్యంలో విద్యాకమిటీ చైర్మన్ చింతలపూడి వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి విద్యార్థినీ, విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన కిట్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రారంభించిన రోజునే విద్యార్థులకు కిట్లు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండటానికి ప్రభుత్వం విశేష కృషి చేసిందని ఎంపీపీ అన్నారు. విద్యార్థులు అందరికీ కిట్లను వైస్ ఎంపీపీ చప్పా సత్య చంద్ర రాణి, ఎంపిటిసి కనిగిరి గంగదుర్గ, కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి చప్పా సత్య చంద్రరాణి, ఎంపిటిసి కనిగిరి గంగదుర్గ, వైస్ చైర్మన్ కొంగర బాలమ్మ, కనిగిరి వీరబాబు, విద్యా కమిటీ సభ్యులు రాణి, గౌరీశంకర్, కె. రాంబాబు, ఉపాధ్యాయులు సి.హెచ్.వి.వి మూర్తి, బోరగా అర్జమ్మ, మఠం ఉదయ్ భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్.యం.ఎజ్రాశాస్త్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు విద్యార్థులకు విద్యా దీవెన కిట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ నేత తోలాటి దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి : ప్రిన్సిపాల్ ఆర్.శిరీష

**రాజవొమ్మంగి, జూన్ 12, (ప్రభాతవార్త):** రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశానికి దరకాస్తులు చేసుకోవాలని నూతన ప్రిన్సిపాల్ ఆర్.శిరీష తెలిపారు. ఎం.పి.సి, బై.పి.సి, సి.ఈ.సి, సి.ఎస్.ఈ గ్రూపులు ఉన్నాయన్నారు. ఎం.పి.సి, బై.పి.సి గ్రూపులకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో అవకాశం ఉన్నదని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు విడి విడిగా హాస్టల్ సౌకర్యం ఉన్నదని అన్నారు. మరిన్ని వివరాలకు కాలేజీ పనిచేసే వేళల్లో సంప్రదించాలన్నారు.

# ప్రజాధనాన్ని విద్యుత్ రూపంలో దోచుకోవడం సరికాదు : పెందుర్తి



**కోరుకొండ, జూన్ 12, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని విద్యుత్ రూపంలో దోచుకోవడం సరికాదని, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పేర్కొన్నారు. కోరుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ హయాంలో లోబడ్జెట్ ఉన్నా కూడా విద్యుత్తు ఉత్పాదన శక్తి 15 వేల మెగావాట్లు పెంచి ఐదు సంవత్సరాల పాటు పవర్ కట్ లేకుండా, ఇన్వర్టర్లు కూడా అవసరం లేని విధంగా, విద్యుత్ సదుపాయంఅందించామని అన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే విద్యుత్తు కోతలతో, లో వోల్టేజ్ సమస్యలతో, ఇన్వర్టర్లు బ్లాక్లో కొనుగోలు చేసుకునే స్థాయికి విద్యుత్తు వినియోగం తీసుకు వచ్చారని, అన్నారు. బిల్లులు ఏడుసార్లు పెంచి ప్రజలకుఅధిక భారం పెంచుతున్నారని, కరెంటు నాణ్యత చూస్తే ఎప్పుడు ఏ వస్తువు కాలిపోతుందో అన్న భయంతో ప్రజలు జీవిస్తున్నారని, ఈ విధమైన దోపిడీని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అదేవిధంగా వ్యవసాయం మీటర్లు వేసి ఒక్కొక్క మీటర్ పై వేలకొలది డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. అధికార పార్టీ గతంలో చేసిన తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సూచించారు. లోవోల్టేజ్ సమస్యతో విలువైన వస్తువులుపాడైపోతున్నాయని వాటికి కూడా నష్టపరిహారం అధికార పార్టీ ఇప్పించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన హత్య కేసులో పోలీసులు చాకచక్యంగా 80 శాతం పనితనంతో చేదించారని భావిస్తున్నానన్నారు. గతంలో పోలీసులు నిర్ధారించిన కేసులపై పోలీసులపై నమ్మకం లేదని పలు ప్రెస్మీట్లో కూడా పెట్టడం జరిగిందని, ఇప్పుడు చేసిన దర్యాప్తు మాదిరిగానే శిరోమండనం కేసులో ఫోన్ కాల్స్ ఆధారంగా బాధ్యులను దర్యాప్తు చేసి ఉంటే శిరోముండనం కేసులో అసలైన బాధ్యులు ఎవరో బయటకు వచ్చే వారిని, దానివలన ఒక సబ్ ఇన్స్పెక్టర్ని బలిచేశారని అన్నారు. ప్రభుత్వ ధనాన్ని ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత పోలీసులకు లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడని వారు ప్రజలకు ఏమి భద్రత ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్ల అవుతాను, క్లస్టర్ ఇంచార్జ్ అడపా వీరబాబు, సీనియర్ నాయకులు రొంగలి శ్రీను, మింగి లక్ష్మీనారాయణ, మారిశెట్టి రమణ, కట్టా సత్తిబాబు, దూది కాంతారావు, మాతాప్రభు, క్లస్టర్ ఇంచార్జ్ సంగిశెట్టి సత్యనారాయణ, బుద్ధ బ్రహ్మాజీ, పరస శ్రీను, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరికం ఏ ఒక్కరికి చదువుకు దూరం కాకూడదు



**ఆలమూరు, జూన్ 12, (ప్రభాతవార్త):** పేదరికం కారణంగా విద్యార్థిని విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఆలమూరు మండల వైకాపా కన్వీనర్, చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఆలమూరు మండలం చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం ప్రభుత్వ పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను వారు సోమవారం విద్యార్థినీ, విద్యార్థులకు అందజేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆలమూరు మండలంలో 49 పాఠశాలలకు గాను 4,418 విద్యార్థిని విద్యార్థులలో 2,130 మంది బాలురు, 2,288 మంది బాలికలకు 8 రకాలతో కూడిన విద్యా కానుకలను పాఠశాలలు తెరిచిన మొదటి రోజే పంపిణీ ప్రారంభించారు. రాష్ట్ర వైకాపా సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, జెడ్పిటిసి సభ్యురాలు తోరాటి సీతా మహాలక్ష్మి, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జగనన్న అమ్మఒడి, నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలు పేద విద్యార్థులకు వరమన్నారు. పేదరికాన్ని జయించాలంటే 'విద్య' ఒక్కటే ప్రధాన ఆయుధమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా ఎన్నో పథకాలు, నూతన సంస్కరణలు అమలు చేస్తున్నారని వాటిని సద్వినియోగించుకుని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదనే మహోన్నత ఆశయంతో సీఎం జగనన్న ఇన్ని పథకాలు అమలు చేస్తున్నారని, దీనివల్ల బడి బయట వుండే పిల్లల సంఖ్య తగ్గి, బాలల బంగారు భవితకు బాటలు వేసినట్లు అవుతుందన్నారు. సీఎం జగనన్న లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ లింకన్, ఎంఈఓ మురళి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ తోరాటి రాంబాబు, చొప్పెల్ల సర్పంచ్ దంగేటి చంద్రకళ, దొండపాటి చంటి, పంచాయతీ కార్యదర్శి యు రేణుక, సుంకర కామరాజు, ప్రధానోపాధ్యాయులు ఏడిద నాగేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ సుంకర శ్రీనివాసు, మోటూరి సురేష్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట : ఎంపీపీ దొమ్మేటి



**అంబాజీపేట, జూన్ 12, (ప్రభాతవార్త):** వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యకు పెద్దపీట వేసిందని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాల్గవ దఫా జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోకా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ గత పాలక ప్రభుత్వాలు విద్య పట్ల నిర్లక్ష్యం వహించి పేద విద్యార్థులకు విద్యను దూరం చేసాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్ది ఉన్నత విలువలతో కూడిన విద్యను వైసిపి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎంఈఓ జె.వి.కనకదుర్గ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 3,953 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందించామన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లలో బ్యాగ్, షూస్, సాక్స్, టై, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందించామని తెలిపారు. ఒకటో తరగతి విద్యార్థులకు ఫిక్టోరియస్ బుక్స్, ఆరవ తరగతి విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు అందజేశామన్నారు. ముఖ్యంగా బాలికలకు ఉన్నత విద్య అందించాలనే సంకల్పంతో మండలానికి ఒక జూనియర్ కళాశాలను ప్రారంభించారన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన బాలికల జూనియర్ కళాశాలలో ఇప్పటివరకు 20 మంది విద్యార్థినులు చేరారని, వివిధ కోర్సులో విద్యను బోధించేందుకు అనుభవజ్ఞులైన ఏడుగురు లెక్చరర్సను నియమించారన్నారు. హెచ్ఎం మోకా ప్రకాష్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన బాలికల జూనియర్ కళాశాలలో బాలికలకు ప్రత్యేకంగా మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు జిల్లా పరిషత్ నుండి నిధులు సేకరించాలని జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మిని కోరారు. ఈ కార్యక్రమంలో మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, సూదాబత్తుల రాము, అప్పన శ్రీను, కుసుమ వరలక్ష్మి, శ్రీనివాస్లు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించిన జనసేన

(5వ పేజీ తరువాయి)

ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది జనసేన లోకల్ కేడర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంచి జోష్ మీద ఉంది జనసేన పార్టీపై పట్టున్న నియోజకవర్గాల్లో మరింత ఫోకస్ చేస్తూ పవన్ చేస్తున్న వారాహి యాత్రపై నాలుగు రోజుల ముందు నుంచి హడావిడి మొదలైంది.ప్రతీ యాత్రకు ముందు పి.గన్నవరం నియోజకవర్గంలో అప్పన్నపల్లి, అయినవిల్లి దేవాలయాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు పూజలు చేయడం ఆనవాయితీ.యాత్రను విజయవంతం చేయడం కోసం శ్రేణుల్ని సమన్వయం పరిచారు పార్టీ కేడర్.ఇటు జనసేన స్థానిక నేతలు ఎవ్వరికి వాళ్ళు ప్రచార రథాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర విజయవంతం కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి 101 నారికేళాలు సమర్పించారు.

ఈ సందర్భంగా వారాహి యాత్రకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శులు మద్దా చంటి, వాసంశెట్టి కుమార్, పి.గన్నవరం మండలాధ్యక్షుడు సాధనాల శ్రీనివాస్, మేడిది ప్రసాద్, సలాది బుచ్చిరాజు, కుప్పాల ఈశ్వరి రాంబాబు, గన్నూరి అన్న వరం, పడాల గిరి, తోలేటి ఉమ, పురంశెట్టి అరుణ్, మట్టా హరి శ్చంద్ర కార్యకర్తలు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలి



**కొత్తపేట, జూన్ 12, (ప్రభాతవార్త):** వరి విత్తనాల కొనుగోలులో రైతులు మోసపోకుండా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సోమవారం కోకో ఫెడ్ ప్రతినిధులు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. కొత్తపేట మండలంలో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించిన నేపథ్యంలో దుకాణాల్లో నాణ్యత కలిగిన వరి విత్తనాలు కొనుగోలు చేయడంలో రైతులు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. విత్తనాల షాపుల్లో పలు రకాల కంపెనీల పేర్లతో విత్తనాలను విక్రయిస్తున్నారని, రైతులకు ఏ కంపెనీ విత్తనాలు కొనుగోలు చేయాలో అర్థం కావడం లేదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విత్తనాల కొనుగోలులో అవగాహన కల్పించి, నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసేలా సహాయం చేయాలని కోకో ఫెడ్ జిల్లా ఇన్చార్జి ఎస్.ఆదిత్య కిరణ్, యువ మోర్చా కాకినాడ జిల్లా ఇన్చార్జి పాలూరి జయ ప్రకాష్ నారాయణ ఆర్డీవో ముక్కంటిని కోరారు.

## ఏపీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్గా సుబ్రమణ్యం



**రాజవొమ్మంగి, జూన్ 12, (ప్రభాతవార్త):** అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ఏ.పి.గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ప్రాథమికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్గా వి.సుబ్రహ్మణ్యం విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ ఏడేళ్లు పాటు ప్రిన్సిపాల్గా పనిచేసిన ఎస్.సత్యవేణి మారేడుమిల్లి గురుకుల పాఠశాలకు బదిలీపై వెళ్లారు. గురుకుల కళాశాల ప్రిన్సిపాల్గా సలోమి రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్గా సలోమి నూతనంగా విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ ప్రిన్సిపాల్గా పనిచేసిన ఆర్.విజయ మోహన్ రావు మారేడుమిల్లి బదిలీ అయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి

### - విద్యార్థులకు విద్యా కానుక కిట్ల పంపిణీ



**రావులపాలెం, జూన్ 12, (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు అందజేస్తోందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ కర్రి లక్ష్మి వెంకట నాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు కోరారు. రావులపాలెం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయురాలు కె.సువర్ణకుమారి అధ్యక్షతన జగనన్న విద్యా కానుక - 4 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, నోటు పుస్తకాలు, మూడు జతల యూనిఫాం, బెల్ట్, షూ, సాక్స్లతో కూడిన కిట్లు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 4852 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, ఫీజు రీయింబర్స్మెంట్, నాడు నేడు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, బాలుర, బాలికోన్నత పాఠశాలల ఎస్.ఎం.సి చైర్మన్లు చిర్ల కనికరెడ్డి, గొలుగూరి సత్యనారాయరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎం. సుబ్బరాజు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్ల (రాగి జావ) పంపిణీ



**గోకవరం, జూన్ 12, (ప్రభాతవార్త):** గోకవరం.పాఠశాలలు పునః ప్రారంభమైన సోమవారం విద్యార్థులకు విద్యాకానుక కిట్ల తో పాటు రాగి జావ ను విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ సభ్యుల సమక్షంలో ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దాసరి చిన్న ధర్మరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక లో భాగంగా విద్యాకమిటీ చైర్మన్ కణితి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పల్లాల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లు గోకవరం మండలం సచివాలయం కరీంనగర్ దాసరి రమేష్, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, తోలేటి రాంప్రసాద్ చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేయడం తో పాటు రాగి జావ ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ వైస్ చైర్ పర్సన్ చంద్ర పాటి వరలక్ష్మి, విద్యా కమిటీ డైరెక్టర్ మద్దాల లక్ష్మణరావు, షేక్ కరిమునిషా, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఎంపీపీ సభ్యులు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడం తో ఈ నెల 17 వరకు హాఫ్ డేస్ స్కూల్స్ నడపనున్నారు. కాగా పాఠశాలలు పునః ప్రారంభమైన తొలి రోజే విద్యార్థులకు 'విద్యాకానుక' అందిస్తున్న జగనన్న ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 43,10,165 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ. 1,042.53 కోట్ల ఖర్చుతో విద్యా కానుక కిట్ల పంపిణీ చేయనున్నారు. విద్యా కానుక కిట్లలో బైలింగువల్ పాఠ్య పుస్తకాలు ( ఒక పేజీలో ఇంగ్లీష్ మరో పేజీలో తెలుగులో పాఠ్యాంశాలు), నోట్ బుక్‌లు, వర్క్‌బుక్‌లు, 3జతల యూనిఫామ్ క్లాత్ కుట్టు కూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగుతో పాటు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీషు–తెలుగు డిక్షనరీ (6–10 తరగతి పిల్లలకు), పిక్టోరియల్ డిక్షనరీ (1–5 తరగతి పిల్లలకు) ఉండనున్నాయి. జగనన్న విద్యాకానుక కిట్ కు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా క్యూ సి ఐ ) తో సహా 4 దశల్లో నాణ్యత పరీక్షలు కూడ పూర్తి చేశారు. ప్రతి విద్యార్థికి దాదాపు రూ.2,400ల విలువైన విద్యా కానుక పంపిణి చేస్తున్న ఘనత ఒక వైఎస్సార్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

## వసతి గృహ సముదాయానికి మంత్రి విశ్వరూప్ శంకుస్థాపన



**అమలాపురం, జూన్ 12, (ప్రభాతవార్త):** అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో రూ75 లక్షల అంచనాతో నిర్మిస్తున్న అర్చకులు వసతి గృహ సముదాయానికి సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ భూమి పూజ చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో ఇటీవల పూర్తిచేసుకున్న పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. మండప పైభాగంలో నిర్మించిన శాలహారం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కోనేరు ఆధునీకరణలో భాగంగా సిమెంట్ పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి పనులకు ప్రారంభించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అర్చకులు, చైర్పర్సన్ దూడల విరీతదేవి ఫణి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కొత్తగా వేసిన రంగులను, శాలహారం పనులను, ప్రసాదం తయారీ భవనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పట్టణ వైస్సార్సీపీ యువత అధ్యక్షులు దూడల ఫణి,ట్రస్ట్ బోర్డు సభ్యులు, పట్టణ అధ్యక్షులు సంసని బులి నాని, మట్టపర్తి నాగేంద్ర, అబ్బిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకానుక అందించిన ఎమ్మెల్సీ ఇజ్రాయల్

**అల్లవరం, జూన్ 12, (ప్రభాతవార్త):** విద్య ద్వారా ఎలాంటి వ్యక్తి అయినా అత్యున్నత స్థానానికి చేరుకోవచ్చు అని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్ అన్నారు. దేశంలోని కాదు ఏ రాష్ట్రంలో కూడా చేయలేనటువంటి విద్యా కానుక కార్యక్రమం మన రాష్ట్రంలో అమలు అవుతుందన్నారు. జగనన్న విద్యా కానుక కార్యక్రమంలో భాగంగా అల్లవరం జిల్లా పరిషతుపాఠశాలలో ముఖ్యఅతిథిగా ఇజ్రాయల్ పాల్గొని విద్యార్థులకు ఈ కానుక అందించారు. విద్యా కానుక ద్వారా మూడు జతల దుస్తులు, స్కూల్ బ్యాగ్, టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, షూస్, సాక్స్ మరియు పిల్లల విద్య కోసం అమ్మ ఒడి పథకం ద్వారా 15 వేలు అందిస్తున్నమన్నారు. ప్రభుత్వం విద్య కొరకు 66 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైనాల వెంకటేశ్వరరావు, అల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొమ్మి బాల వేణి. జడ్పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు నిచ్చెన కోళ్ల మౌనిక, బసవా వరహాలు, స్కూల్ అధ్యాపక సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మంచినీరు ఇవ్వండి...మున్సిపాలిటీ వద్దజనసేన ఆందోళన



**అమలాపురం టౌన్, జూన్ 12, (ప్రభాతవార్త):** అమలాపురం మున్సిపాలిటీలో గల పలు వార్డుల్లో మంచినీరు కోసం ఇబ్బందిపడుతున్నారని ఈ విషయంపై ఎన్నిసార్లు కౌన్సిల్ సమావేశంలో చెప్పినా పట్టించుకునే నాథుడే లేడని 6వ వార్డు కౌన్సిలర్ పిండి అమరావతి అన్నారు. ఈ విషయాలు వివరిస్తూ మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడుకు వినతిపత్రం అందించారు. మోటార్స్ కాలిపోయి పదిహేను రోజులు అయినా రిపేర్ చేయించలేని స్థితిలో అమలాపురం మున్సిపాలిటీ ఉందన్నారు. కనీసం ట్యాంకర్లు ద్వార కూడా మంచినీరు పంపిణి చేయడంలేదని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. 9వ వార్డు కౌన్సిలర్ గోలకోటి విజయలక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలు దాహార్తి తో అలమటిస్తుంటే పట్టించుకొని నేతలు పక్క మండలాలకు మున్సిపల్ ట్యాంకర్లు ద్వారా నీరు సరఫరా చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కాల సతీష్, పిండి రాజా, సుధా చిన్న, గండి స్వామి, చిక్కం బీముడు, ఆకుల బుజ్జి, తూము రమేష్, దంగేటి శ్రీహరి, పొణకల ప్రకాష్, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఎప్పుడు మేముంటాం : జక్కంపూడి



**కోరుకొండ, జూన్ 12, (ప్రభాతవార్త):** రాజానగరం నియోజకవర్గంలోని ప్రజలకు అండగా ఎప్పుడు అండగా మేము ఉంటామని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండలో ఈ ఏడాది మార్చి 3వ తేదీన కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామి రథయాత్ర సందర్భంగా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలును కోల్పోయిన కాపా నాగబాబు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడి, కొండంత భరోసాను కల్పించి ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారని, అలాగే బాధితునికి ప్రైవేటు మల్టీ స్పెషాలిటీ ఆసుప్రతిలో మెరుగైన చికిత్స అందించా మన్నారు.అలాగేనాగబాబు రెక్కలకష్టమేఆధారమైనందున కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే రాజా చేసిన విజ్ఞప్తికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి, దేవాదాయ శాఖ కమిషనర్ స్పందించడంతో బాధితుడి సతీమణికి దేవదాయ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పించారు. ఇదే ఘటనలో గాయపడిన మరో బాధితుడు కూర్మదాసు శ్రీనివాస్ అలియాస్ వెంకన్నబాబుకు ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సాయం మంజూరు చేసిందని ఎమ్మెల్యే రాజా తెలిపారు. అలాగే కోటి కేశవరం గ్రామంలో గతంలో కల్వర్టు నిర్మాణం సందర్భంగా మట్టిపెళ్లలు విరిగిపడి చనిపోయిన బూలా రాంబాబు కుటుంబానికి ప్రభుత్వం మంజూరుచేసిన 2 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే రాజా అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి కర్రి నాగేశ్వరావు, ఎంపీపీ ఉల్లి సూర్య కుమారి బుజ్జిబాబు,మండల కన్వీనర్ అడపా కనక రాజు, కో కన్వీనర్ గణేసుల పోశయ్య, డివిఎంసి మెంబర్ సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ తాడి రజిని హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం మాతృవందన్ పథకం

### - కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి వెల్లంవెల్లి మురళీధరన్



**కాకినాడ రూరల్, జూన్ 12, (ప్రభాతవార్త):** గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్యవంతమైన సమాజం కోసం మాతృ వందన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పోషకాహారాలను అందిస్తుందని కేంద్ర విదేశాంగ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి వెల్లంవెల్లి మురళీధరన్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలంలోని పెనుమర్తి గ్రామంలో సోమవారం అంగన్వాడి కేంద్రానికి విచ్చేసిన ఆయనకి బీజేపీ మండల అధ్యక్షులు కాళ్ళ ధనరాజు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ 9 సంవత్సరాల పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. బాలింత మహిళలు ఆరోగ్యంగా ఉంటె పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని వారు క్రమం తప్పకుండా పౌష్ఠికాహారం తీసుకునేలా అంగన్వాడిలు పర్యవేక్షించాలని అన్నారు. మాతృ వందన్ అనే పథకం ప్రతీ తల్లికి అవసరమని,గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ పథకం ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన అమలు చేస్తుందని ఈ పథకం కింద మహిళలకు రూ. 5 వేలు అందిస్తుందని అన్నారు. అలాగే అంగన్వాడీకి వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారు బరువు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తన చేతుల మీదుగా పిల్లలకు అన్నప్రాశనచేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్,బీజేపీ రాష్ట్ర మేధావుల విభాగం కన్వీనర్ ముత్త నవీన్ కృష్ణ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకురి సూర్యనారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు, మాల కొండయ్య, కవికొండల భీమశేఖర్, తోట సర్వరాయుడు, గౌతు చిన్నా మండల మహిళా మోర్చా కార్యదర్శి మంగాయ్యమ్మ, చిన్న అప్పాజీ, చోడిశెట్టి రామేష్ బాబు, కేతినేని విజయరామ్మయ్య, పైడ వెంకటనారాయణ, అనపర్తి వెంకటేష్, అక్షయకుమార్, కంచుమర్తి సూర్యనారాయణ, పిల్లి రాజశేఖర్, పెనుమర్తి సర్పంచ్ పెంకె ఆనంద్, ఐ సి డి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కే.ప్రవీణ, సిడిపిఓ లక్ష్మీ, సూపర్వైజర్ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు : బొమ్మి ఇజ్రాయిల్



**అల్లవరం, జూన్ 12, (ప్రభాతవార్త):** వేసవిజ్ఞాన శిబిరంలో భాగంగా గోడి శాఖా గ్రంథాలయం నందు మే 8 నుండి జూన్ 11 తేదీ వరకు 35 రోజులు పాటు విద్యార్థులకు పుస్తకం పఠణం నీతి కథలు స్పోకెన్ ఇంగ్లీష్ చిత్రలేఖనం క్రాఫ్ట్ దేశభక్తి గేయాలు పద్యములు తెలుగు భాషలో వ్యాకరణం మొదలైన అంశములను ఈ వేసవి శిక్షణ శిబిరంలో రిసోర్స్ పర్సన్స్ విద్యార్థులకు చెప్పడం జరిగింది ముగింపు సభకు ముఖ్య అతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్ పాల్గొన్నారు 35 రోజులు పాటు వేసవి శిక్షణ శిబిరాలు ఘనంగా నిర్వహించారని గ్రంథాల సిబ్బందిని అభినందించారు విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి అని సూచించారు అనంతరం విద్యార్థులు తమను నేర్చుకున్న అంశములను ఈ సమావేశంలో చెప్పడం జరిగింది అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు అందజేసియున్నారు. ఈ కార్యక్రమంలో గోడి గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి, ఎంపీటీసీ అచ్యుతం, గ్రంథాలయ అధికారి సత్యనారాయణ మరియు గ్రంథాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో చాగల్లు మండల వాసులు



**చాగల్లు, జూన్ 12, (ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి 216 జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో స్థానిక చాగల్లు మండలానికి చెందిన వారు ఉన్నారు. హైదరాబాద్ వివాహానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఈ దుర్ఘటన జరిగింది. కారులో మొత్తం ఎనిమిది మంది వస్తుండగా అందులో ఉన్న ఆరుగురు మృతి చెందడం జరిగింది. ఇద్దరిని రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. ఈ దుర్ఘటనలో చాగల్లు మండలానికి చెందిన వ్యక్తులు ఉన్నారు. మునగట్ల గ్రామానికి చెందిన రేలంగి లక్ష్మి మృతి చెందగా, వీరనగరం వాసి ఆతుకూరి దుర్గని రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

## నీటి ట్యాంకర్‌తో పాటు ట్రాక్టర్ బహుకరించిన మార్గాని భరత్



**చాగల్లు, జూన్ 12, (ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు గ్రామపంచాయతీకి సుమారు 8.70 లక్షల రూపాయల నిధులతో మంచి నీటి ట్యాంకర్‌తో పాటు ట్రాక్టర్‌ను సోమవారం నాడు స్థానిక చాగల్లు గ్రామపంచాయతీలో అందజేసిన రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు శ్రీ మార్గాన్ని భరత్ రామ్. గ్రామంలో మంచినీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో నీటిని సరఫరా చేయాలంటే గ్రామపంచాయతీ ఇప్పటివరకు ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వచ్చింది. ఎంపీ భరత్ రామ్ నిధులతో సమకూర్చిన ఈ ట్యాంక్ చాగల్లు ప్రజల దాహార్తిని తీర్చనున్నది. ప్రధానంగా దళితవాడలో నీటి సమస్యను తలెత్తినప్పుడు ఈ ట్యాంకర్ ద్వారా మొదటి ప్రాముఖ్యతగా నీటిని సరఫరా చేయనున్నారు. ఎంపీ నిధులతో ట్యాంకర్ రావడంలో విశేషంగా కృషి చేసిన జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి గండ్రోతు సురేంద్ర కుమార్ సేవలను గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి,గ్రామ కార్యదర్శి ఎల్ రవి కుమార్ సంయుక్తంగా కొనియాడారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం కొబ్బరికాయలు కొట్టి ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రా శబరిమలై 12వ వార్షికోత్సవం

### - ఆలయంలో భారీ అన్నదానం- విశేషంగా పాల్గొన్న భక్తులు



**శంఖవరం, జూన్ 12, (ప్రభాతవార్త):** శంఖవరం మండలం సిద్ధి పుణ్యక్షేత్రంలో వెలసిన ఆంధ్రా శబరిమల ఆలయ 12వ వార్షికోత్సవం వేడుకలు సోమవారం ఆలయ చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున గణపతి పూజతో ప్రారంభమయ్యి ఆలయ ప్రాంగణంలో హెూమాలు, క్రతువులు నిర్వహించి, స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి సుందరంగా పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని పూజలు నిర్వహించామని, ప్రతి సంవత్సరం స్వామి వారి సన్నిధిలో వార్షికోత్సవం, విషు పూజ, శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, కార్తీక మాసంలో రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటారని ఈ ముఖ్య దినాలలో భక్తులకు మహా అన్నదానం నిర్వహిస్తామని శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు. వార్షికోత్సవం పరిష్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం ఆలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# రవితేజ మూవీ టైటిల్ 'ఈగల్'

మాస్ మహారాజా రవితేజ, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో రూపొందించిన ధమాకాతో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ సోలోహిట్ అందుకున్నారు.. దర్శకుడిగా మారిన కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో చేయబోతున్న మాసివ్ ప్రాజెక్టు కోసం రవితేజ పీపుల్ మీడియా ఫ్యాక్టర్ ప్రొడక్షన్ హౌస్‌తో మళ్లీ కలిసి పనిచేస్తున్నారు. మేకర్స్ తాజాగా సోమవారం టైటిల్ ను ప్రకటించారు.. చాలా ఆసక్తికరంగా ఉంది. రవితేజ మోస్ట్ వాంటెడ్ పెయింటర్. అతన్ని పట్టుకోవటానికి రా ఏజెన్సీ వెతుకుతూ ఉంటుంది. ఇంతో ఓ వ్యక్తి అతను పత్తిని పండించే రైతు అని చెబుతాడు.. తనకి



ఇంకొన్ని అవతారాలు కూడ ఉన్నాయి. చివరగా రవితేజ ఒక సరస్సు వద్ద నిలబడి పాక్షికంగా తన ముఖాన్ని చూపిస్తారు. ఈ తర్వాత ఈగల్ అనే టైటిల్‌ను రివీల్ చేశారు.. ఇందులో అనుపమ పరమేశ్వరన్, నవదీప్, మధుబాల వంటి తారాగణం కూడ కన్పించారు.కావ్యా భాస్కర్ మరో కథానాయిక.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. కార్తీక్ ఘట్టమనేని రచన, దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి మణిబాబు కరణంతోపాటు దర్శకుడు స్వయంగా స్క్రిప్టును రాశారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈగల్ మూవీని 2024 సంక్రాంతికి విడుదలచేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.

# శ్రీవిష్ణు 'సామజవరగమన'



హీరో శ్రీవిష్ణు 'సామజవరగమన' తో హిలేరియస్ ఎంటర్‌టైనర్ అందించటానికి రెడీ అయ్యారు. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ పతాకంపై ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈచిత్రం టీజర్, ఇతర ప్రమోషన్స్‌కు మంచి స్పందన వస్తోంది. అనిల్ సుంకర సమర్పి స్తున్నారు. ఈచిత్రంలో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. సోమవారం మేకర్స్ ఆకట్టుకునే పోస్టర్ ద్వారా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్స్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంది.

# 'వేటాడతా' మూవీ ప్రారంభం

అంకయ్య ఆర్ట్‌క్రియేషన్స్ పతాకంపై అనిత మూవీస్ సమర్పణలో అరుణ్, సృజనలను హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ సురేష్‌రెడ్డి దర్శకత్వంలో అంకయ్య ఎం నిర్మిస్తున్న చిత్రం 'వేటాడతా'.. ఈచిత్రం ప్రారంభోత్సవం ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగింది.. ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ కెమెరా స్విచ్చాన్ చేశారు.. నాగులపల్లి పద్మిని స్క్రిప్టును అందించారు.




నిర్మాత మాట్లాడుతూ, మా బ్యానర్‌లో మాయా మహల్ మొదటి చిత్రం అన్నారు. మరో రెండు చిత్రాలకు సంబంధించి పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు. మా అబ్బాయి అరుణ్‌ను హీరోగా పరిచయం చేస్తూ నాలుగతోసినిమాగా వేటాడతా చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సినిమా ఉంటుందన్నారు. ఇందులో తాను కూడ టైటిల్ రోల్ చేస్తున్నానని అన్నారు. దర్శకుడు సురేష్‌రెడ్డి మాట్లాడుతూ, బరి సినిమా తనకు దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చిందన్నారు. ఈచిత్రం నాకు రెండో చిత్రం అన్నారు. సస్పెన్స్, మిస్టరీతో రూపొందుతుందన్నారు. ఈనెలాఖరులో షెడ్యూల్ ప్రారంభిస్తామన్నారు. అరకు, నంద్యాల, హైదరాబాద్ ప్రాంతాల్లో షూటింట్‌కు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ సృజన, హీరో అరుణ్ తదితరులు మాట్లాడారు.




# ప్రేక్షక దేవుళ్లు ఇచ్చిన తీర్పు..రియల్ బ్లాక్‌బస్టర్

బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం అన్‌స్టాపబుల్... నక్షత్ర, ఆక్సాఖాన్ హీరోయిన్లుగా నటించారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్ బ్యానర్‌పై నిర్మాత రజిత్‌రావు గ్రాండ్‌గా నిర్మించారు. ఈనెల 9న ఈచిత్రం విడుదలైన సూపర్‌బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసందర్బంగా యూనిట్ సక్సెస్‌మీట్



నిర్వహించింది.. హీరో సన్నీమాట్లాడారు.. ఈచిత్రాన్ని చూసిన ప్రేక్షకులు సినిమా బాగుందని అన్నారని అన్నారు. సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కొన్ని రివ్యూల్లో భిన్నాభిప్రాయాలు వచ్చాయని, అయితే ఎవరి అభిప్రాయం వారిది అని అన్నారు. సినిమా చూసిన ప్రతిఒక్కరూ బాగుందని చెప్పటం ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు డైమండ్ రత్నబాబు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ప్రేక్షకులు మెచ్చుకోవటం ఆనందంగా ఉందన్నారు.. హాయిగా నవ్వించాలనే ఉద్దేశ్యంతో ఈసినిమా చేశానని అన్నారు. ప్రేక్షక దేవుళ్లు ఇచ్చిన తీర్పు రియల్ బ్లాక్‌బస్టర్ అన్నారు. ఇకపై అన్నీ నవ్వించే సినిమాలే చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆక్సాఖాన్, నిర్మాత రజిత్‌రావు తదితరులు మాట్లాడారు.

# గోపీచంద్ తాజా చిత్రం టైటిల్ 'భీమా'



మాచో హీరో గోపీచంద్ తన 31వ చిత్రం కోసం ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్షతో చేతులు కలిపారు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్ నెం14గా నిర్మాత కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర నిర్మాతలు సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ లాంచ్ చేశారు. ఈచ్తిరానికి భీమా అనే టైటిల్‌ను ప్రకటించారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో గోపీచంద్ ఫెరోషియస్ పోలీసు అధికారిగా ఇంటెన్స్ రోల్‌లో కన్పించా రు.. ఫస్ట్‌లుక్ గోపీచంద్ ఆవేశ పూరితంగా చూస్తే రగ్డ్ లుక్‌లో కన్పించారు. బ్యాగ్రౌండ్‌లో ఒక ఎద్దును కూడ మనం చూడ వచ్చు.. కన్నడలో మంచి చిత్రాలను అందించిన హర్షఈచిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, ఇతర అంశాలతో కూడిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా చిత్రం రాబోతోంది. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతోంది. హీరోయిన్, ఇతర వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# 'కోడ్ రామాయణ' ఫస్ట్‌లుక్

సౌద అరుణ స్టూడియోస్ పతాకంపై ద్రవిడ భూమి యొక్క ఆత్మగౌరవ నినాదంతో పాపులర్ రైటర్ సౌద అరుణ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం కోడ్ రామాయణ... ఈచిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బౌద్ధ బిక్షువు బంతెషీల్ రక్షిత్ , ప్రముఖ రచయిత్రి లలిత చేతులమీదుగా కోడ్ రామాయణ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో దుర్వాసుడు పాత్రలో నటించిన భరద్వాజ, చిత్ర దర్శకులు సౌద అరుణ్ మాట్లాడుతూ, కోడ్ రామాయణ మొదటి భాగం నామకరణ బాలసాలకు వచ్చిన పెద్దలకు ధన్యవాదాలు అన్నారు. ఇపుడు సంగీత సాహిత్యాలతతో వర్ధిల్లిన గడ్డే ద్రవిడ భూమి ఈ గడ్డపై పుట్టిన మేం జైశ్రీరావణ అని స్మరించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ద్రవిడ భూమి ఆత్మగౌరవం అనే నినాదంతో ద్రవిడ భూమి యొక్క గొప్పతనాన్ని ప్రపంచం మరింత అర్ధంచేసుకోవటానికి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. తప్పకుండా ఎవ్వరినీ వ్యతిరేకించటానికి ఈ సినిమాను తీయటం లేదని అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




# 'వీరసింహారెడ్డి' 100 రోజుల వేడుక

నటసింహ నందమూరి బాలకృష్ణ 107వ చిత్రం 'వీరసింహారెడ్డి'.. 100 రోజులు పూర్తిచేసుకుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది.. ఈమాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. బాలకృష్ణ పుట్టినరోజుప సందర్భంగా వీరసింహారెడ్డి 100




